# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 23 సెప్టెంబర్ 2024


## మంచి ప్రభుత్వంపై ఇంటింటా అవగాహన

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలంలోని ఓబు లవారిపల్లె తదితర గ్రామల్లో మన ప్ర భుత్వం మంచి ప్రభుత్వం కార్యక్రమం పై ఇంటింటా అవగాహన కల్పించడం జరిగిందని మండల టీడీపీ నాయకులు వాసుదేవరెడ్డి, సెక్రటరీ భారతి, వీఆర్వో హరిప్రసాద్, మహిళా పోలీసు సరస్వతి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్ర జా సమస్యలు శాశ్వతమైన సమస్య లు ఏమైనా పింఛన్లు రాకుండా, రేషన్ కార్డు లేకుండా ఇంటి స్థలాలు లేకుండా ఉన్న తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే వెంట నే పరిష్కార మార్గాలు చూపుతామన్నారు. అదే విధంగా గత ప్రభుత్వంలో లేని పథకాలు కూడా మన కూటమి ప్రభుత్వంలో అందించి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్థల తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి ఘనంగా బోనాలు

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:

మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం బోనాలు ఘనంగా నిర్వహించారు. అనంతపురం, చౌటపల్లి కొత్తపల్లి ఏనుగులవారిపల్లె హరిజనవాడ గుడ్లవారిపల్లె గ్రామ ప్రజలు ఆదివారం అమ్మవారికి అత్యంత వైభవంగా బోనాలు నిర్వహించారు అమ్మవారికి ప్రత్యేక అలంకారం నిర్వహించి ఘనంగా పూజలు నిర్వహించారు ఆలయ కార్య నిర్వహణ అధికారి మారుతి ప్రసాద్ చైర్మన్ మురళీలాలి రెడ్డయ్యలు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి బోనాలు సమర్పించారు.



# అర్హులందరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు

- దీపావళి నుంచి 3 సిలిండర్ల పథకం అమలు
- మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం
- రాబోయే ఐదు సంవత్సరాలలో రాయచోటి నియోజకవర్గం రూపురేఖలు మారుస్తాం
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:

పేదల సంక్షేమమే తమ కర్తవ్యంగా అర్హులందరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి మండల పరిధిలోని సిబ్యాల గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం ప్రజా దర్బార్ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా యువ జన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శా ఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎవరూ చేయని విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో వివిధ సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల నుంచి ఇది మంచి ప్రభుత్వం అని ఒక గుర్తింపు తీసుకురావడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఎన్ని కల ప్రచారంలో ఇచ్చిన హామీలలో భాగంగా వచ్చే దీపావళికి అర్హులైన ప్రతి ఇంటికి మూడు సిలిండర్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగు తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి త్వరలో విధి విధానాలు రూపొందించి మహిళలకు ఉచిత బస్సు సౌక ర్యాన్ని త్వరలో కల్పించడం జరుగుతుందన్నారు. పింఛన్లు కుల మ తాలకు, పార్టీలకు అతీతంగా చెప్పిన విధంగా అందజేస్తున్నామన్నా రు. సీఎం చంద్రబాబునాయుడు పేద ప్రజలు ఎవరూ ఆకలితో పస్తు లు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో అన్నా క్యాంటీన్లు ప్రారంభిం





చడం జరిగిందన్నారు. డ్వాక్రా మహిళలకు రూ.5 నుంచి రూ.10ల క్షల వరకు రుణాలు ఇచ్చి సంఘాలను బలోపేతం చేస్తున్నామన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. మండలంలోని అ ర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఇల్లు మంజూరుకు సంబంధించి ఎన్నో అవకతవకలు జరిగా యని వాటన్నింటినీ సరిదిద్దడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో ఎన్టీఆర్ కాలనీలు నిర్మించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో భూ ఆక్రమణలు జరిగాయని అవన్నీ తిరిగి స్వాధీనం చేసుకొని పేద లకు పంచడం జరుగుతుందన్నారు. కువైట్, సౌదీ లాంటి ఇతర ప్రాం తాలకు వెళ్లి అక్కడ ఇబ్బందులు పడుతున్న వారి సమస్యలు పరిష్కరి స్తామన్నారు. రాబోయే 5 సంవత్సరాలలో రాయచోటి నియోజకవర్గా న్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం జరుగుతుందని ఇందుకు ప్రతి ఒక్కరూ తమకు సహాయ సహకారాలు అందించాలన్నా రు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజా ప్రతిని ధులు, ప్రజలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ సిఇఓగా ఓబులమ్మ

కడప, సెప్టెంబరు 22, ప్రభాతవార్త



ఉమ్మడి కడప జిల్లా సిఇఓగా చిలంకూరు ఓబులమ్మ నియమితులయ్యారు. ఆమె ప్రస్తుతం అనంతపురం డిఎల్‌డిఓగా ఇంచార్జి జెడ్పీ సిఇఓగా, ఇంచార్జి పిడిగా వ్యవహరిస్తున్నారు. ఈమె ప్రస్తుతం బదిలీపై కడప రెగ్యులర్ జడ్పీ సిఇఓగా బదిలీ అయ్యారు.

## నిద్రపోతున్న నిఘా.. తూతూ మంత్రంగా బీట్ నిర్వహణ

- నైట్ చెకింగ్‌లు, రాత్రి చెకింగ్, బీట్ పుస్తకాలు ఎత్తివేత
- కడప జిల్లాలో ఏటీఎం దొంగల స్వైర విహారం
- ఒంటిమిట్ట, ద్వారకానగర్ ఏటీఎంలలో భారీ చోరీ
- ఒంటిమిట్టలో రూ.36.11లక్షలు, కడపలో రూ.6.19లక్షలు నగదు అపహరణ
- ఏటీఎంలను గ్యాస్ కట్టర్‌తో కట్ చేసి చోరీ
- విశ్వేశ్వర సర్కిల్ ఏటీఎంలో చోరీకి విఫలయత్నం
- సైరన్ మోగడంతో అక్కడి నుంచి పరార్
- హర్యానాకు చెందిన గ్యాంగ్‌గా పోలీసుల గుర్తింపు

కడప క్రైం, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:

కడప జిల్లాలో ఏటీఎంలలో దొంగతనం భారీ స్థాయిలో జరిగింది. అర్ధరాత్రి జిల్లాలోని ఒంటిమిట్ట, కడప నగరంలోని ద్వారకానగర్‌లకు చెందిన ఏటీఎంలలో భారీ స్థాయిలో నగదు దొంగలు అపహరించారు. ద్వారకానగర్‌లోని ఉషారాణి ఆసుపత్రి సమీపంలోని ఏటీఎంలో దొంగలు ప్రవేశించి సుమారు రూ.6,19,300 నగదు దోచుకెళ్లారు. అలాగే జిల్లాలోని ఒంటిమిట్ట పీఎస్ పక్కనే ఉన్న ఏటీఎంలో తెల్లవారుజాము 2 నుంచి 3 గంటల సమయంలో ఈ దొంగలు రంగప్రవేశం చేసి సుమారు రూ.36,11,400 నగదు దోచుకెళ్లారు. రెండు ఏటీఎంలలో కలిపి రూ.42,30,700 నగదు దుండగులు దోచుకెళ్లారు. మొదట నగరంలోని విశ్వేశ్వరయ్య సర్కిల్ వద్ద ఉన్న ఏటీఎంలో అర్ధరాత్రి చోరీకి ప్రయత్నించారు. సైరన్ అలారం మోగడంతో వెనుదిరిగి ద్వారకానగర్‌లోని ఏటీఎంలో గ్యాస్ కట్టర్‌తో ఏటీఎంను కట్ చేసి నగదు దోచుకెళ్లారు. ఇదంతా హర్యానాకు చెందిదిన గ్యాంగ్ ముఠా పనే అని ఓ నిర్ధారణకు వచ్చారు. గత ఆరు నెలల కాలంగా కడప జిల్లాలో ఇటువంటి దొంగతనాలు చోటు చేసుకోలేదు. ఇటీవల కాలంలో దొంగలు సబ్దుగా ఉండి ఒక్కసారిగా కడప జిల్లాలో ఈ తరహా దొంగతనాలకు పాల్పడడంతో స్థానికులు, పోలీసులు హడలెత్తుతున్నారు. దీనికి ప్రధాన కారణం పోలీసులు వైఫల్యమే అని స్థానికులు చర్చించుకుంటున్నారు. గతంలో రాత్రివేళల్లో నైట్ బీట్‌లు ముమ్మరం చేసేవారు. ఆయా పీఎస్‌ల పరిధిలో 2, 3 బీట్లతో పాటు హైవే పెట్రోలింగ్, బ్లూకోల్ట్స్ సిబ్బందితో పాటు సిబ్బంది పర్యవేక్షణాధికారి ఎస్సై విధుల్లో ఉంటారు. వీరిపై ఒక సీఐ స్థాయి అధికారి సిబ్బంది డ్యూటీలు పర్యవేక్షిస్తూ రాత్రి 10 నుంచి ఉదయం 5 వరకు విధుల్లో ఉంటారు. వీరందరిపై ప్రతి రోజు డీఎస్పీ అధికారి డ్యూటీల సిబ్బంది పని తీరు పర్యవేక్షించేవారు. ఇటీవల కాలం ఈ నైట్ బీట్‌లు తూతూమంత్రంగా చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. రాత్రివేళల్లో కొంత మంది సిబ్బంది సెకెండ్‌షోలకు వెళ్తున్నట్లు తెలుస్తోందది. అంతేకాకుండా అక్కడక్కడ కొన్ని పాయింట్లలో బీట్ చెకింగ్ పుస్తకాలలో సంతకాలు చేయించుకునేవారు. ఇటీవల కాలంలో వాటికి పోలీసులు స్వస్తి చెప్పినట్లు తెలుస్తోంది. దీన్ని ఆసరాగా తీసుకొని హర్యాణా గ్యాంగ్ చేతి వాటం నిర్వహించారు. పోలీసుల బీటు నిర్వహణ సక్రమంగా ఉండి ఉంటే ప్రజా ధనం దుర్వినియోగం అయ్యేది కాదు. ఏటీఎంలలో సీసీ కెమెరాల నిఘా కూడా సక్రమంగా లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని ఏటీఎంలలో సీసీ కెమెరాలు నామమాత్రంగా ఉండడంతో పాటు అవి సక్రమంగా పనిచేయకపోవడం దొంగలకు మరింత అవకాశం ఇచ్చినట్లుగా చెప్పవచ్చు. అయితే పోలీసులు ఈ దొంగతనాల పట్ల నిఘా పటిష్టం చేయడంతో పాటు చోరీకి పాల్పడిన ముఠాను అరెస్టు చేయడంలో కీలకపాత్ర పోసించాల్సి ఉంది. హర్యానా గ్యాంగ్ మొత్తానికి సవాల్ విసిరినట్లు తెలుస్తోంది. పోలీసుల పనితీరు, బీట్ నిర్వహణ, తదితర అంశాలపై ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడంలో పోలీసులు చొరవ తీసుకోవాల్సి ఉందని ప్రజలు కోరుతున్నారు. వన్‌టౌన్ సీఐ రామకృష్ణ, సీసీఎస్ సీఐ హేమకుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది ఏటీఎంను పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డాక్టర్ బీఆర్. అంబేద్కర్‌ను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి

పీలేరు, సెప్టెంబరు 22 ప్రభాతవార్తః



ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బ్యానర్‌ను అధికార దురహంకారంతో భూస్వామ్య రాజరిక అహంతో పత్రికా ముఖంగా తొలగించిన ఎమ్మెల్యే రఘురామకష్ణరాజును ఎమ్మెల్యే పదవి నుంచి తొలగించాలని అదేవిధంగా జనసేన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే నానాజీ దళిత మెడికల్ కళాశాల ప్రొఫెసర్‌పై దాడి చేయడం అనరాని మాటలు అంటూ చెప్పుకోలేని మాటలతో దూషించడం జరిగిందని పీలేరు పట్టణ పోలీసు స్టేషన్‌లో దళితులను అవమానపరిచిన వారిపైన చర్యలు తీసోవాలని పోలీసులకు ఫిర్యాదు చేయాలని వెళితే అక్కడ ఉన్న పోలీసు సిబ్బంది ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నాడని అతనిపై కూడా విచారించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలకు పాల్పడిన ఎమ్మెల్యే రఘురామకష్ణంరాజు ఎమ్మెల్యే నానాజీ పైన అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు, దళిత నాయకులు సదాశివ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు దుస్తులు పంపిణీ చేస్తున్న డాక్టర్ ఇందాదుల్లా

పీలేరు, సెప్టెంబరు 22 ప్రభాతవార్తః



వరద ప్రభావిత ప్రాంత బాధితులకు దుస్తులు పంపిణీ చేసి ఆదుకున్న పీలేరుకు చెందిన తెదేపా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్‌బాష, దూదేకుల కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ జి. ఇందాదుల్లా ఆదివారం విజయవాడలోని పాత రాజేశ్వరి పేట, గొల్లపూడి, బొమ్మసాని, సుబ్బారావునగర్, నివాసులకు దుస్తులు పంపిణీ చేసి వరద బాధితులకు సహాయ సహకారాలు అందించిన పీలేరుకు చెందిన డాక్టర్ జి. ఇందాదుల్లా ఆధ్వర్యంలో విజయవాడలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం నాయకులు కడప ఆయిల్‌మిల్ యజమాని ఓబులేశు, అజంతుల్లా, హబీబుల్లా, ఫైజానుల్లా, ఖాదర్‌బాష, గుంగూరు ఆదం షఫీ పాల్గొన్నారు.

## ఆవుల దొంగలు ఉన్నారు జాగ్రత్త....

పీలేరు, సెప్టెంబరు 22 ప్రభాతవార్తః

నియోజకవర్గంలోని కేవి.పల్లె మండలంలో గత సోమవారం ఆవు దొంగతనం మరువక ముందే శనివారం రాత్రి మరొక ఆవును దొంగలించారు. వివరాలు కేవిపల్లె గ్రామ సచివాలయ పరిధిలోని తోటి మాల పల్లె, పడమర దిశగా ఉన్న కుమ్మరపల్లెలో వరుసగా జరిగిన ఆవుల దొంగతనాలు ఊటుపల్లె శ్రీనివాసులు, కష్ణారెడ్డి రైతులు అప్పులుచేసి రూ.లక్షలు పెట్టి కొనుగోలు చేశారు. పోలీసు స్టేషన్ అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరారు. మండలంలోని పాలరైతులు చాలా అప్రమత్తంగా ఉండాలని పోలీసు స్టేషన్ అధికారులు ప్రజలకు తెలియజేశారు.

## ఆక్రమణలకు గరైన భూముల సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

పీలేరు, సెప్టెంబరు 22 ప్రభాతవార్తః



పీలేరు గ్రామ పంచాయతీ పరిధిలో ఆక్రమణలకు గురైన చెరువులను రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు ఆదివారం సర్వే చేశారు. చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురైనట్లు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి సూచనలు మేరకు తహశీల్దారు భీమేశ్వరరావు ఆదేశాలతో చెరువు సర్వే నెంబరు 30లో 27.17 ఎకరాలు ఒడ్డుకుంటలో 1.14 ఎకరాలు చెరువు భూమి విస్తీర్ణాన్ని సర్వే నిర్వహించి ఆక్రమణకు గురైన నివేదికను మండల తహశీల్దారుకు అందజేసినట్లు సర్వే అధికారులు తెలి పారు.

## పర్యాటకులతో కిక్కిరిసిన సిద్దవటం కోట

సిద్దవటం, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:



సిద్దవటం కోటలో ఆదివారం పర్యాటకుల తాకిడి నెలకొంది. కడప నగరంతో పాటు రా జంపేట, బద్వేలు ప్రాంతాల నుంచి కుటుంబ సభ్యులతో కలసి పర్యాటకులు సిద్దవటం కో టను సందర్శించారు. ముస్లిం సోదరులు హజ రత్ సయ్యద్‌షా - బిస్మిల్లా షాఖాద్రి దర్గాలో ప్రార్థనలు చేశారు. అలాగే మొదటి మంటపం నుంచి విచ్చేసిన పర్యాటకులు 2వ మంటపం, డంకా నగర్, ఈద్గా, నంది విగ్రహం కామాక్షి గుడి, బయల్పడ్డ శివలింగం, హాజరత్ సయ్యద్ షా బిస్మిల్లా షాఖాద్రి దర్గాను సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి కోటలో విడిది చేసి మధ్యాహ్నం సహపంక్తి భోజనం చేశారు. అనంతరం సాయంత్రం వారి గమ్యాలకు వెళ్లారు.

## స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం



సిద్దవటం, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:

సిద్దవటం మండలం పెద్దపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని కనుమలోపల్లి గ్రామ సమీపాన శ్రీశ్రీ మందగిరి శనీశ్వరాలయంలో జియాలజీ ఇన్ జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం దేవస్థానం పరిసర ప్రాంతాల్లో చెత్తను తొలగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, పెద్దపల్లి గ్రామ సర్పంచ్ ప్రతినిధి తూర ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి, బొడ్డే వెంకటరమణ నాయుడు, రెడ్డయ్య నాయుడు, సుబ్బయ్య నాయుడు, నరసింహనాయుడు, వెంకటరామయ్య, నరేష్ నాయుడు, శ్రీకాంత్, శీను, జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## బోరెడ్డిగారిపల్లెలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

గాలివీడు, సెప్టెంబర్ 22(ప్రభాతవార్త):



తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటై వంద రోజులు పూర్తయిన సందర్భంగా బోరెడ్డిగారిపల్లె గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి మస్తాన్ బీ ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలతో ఒకేసారి పింఛన్ల పెంపు అన్నా క్యాంటీన్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలపై బోరెడ్డిగారిపల్లె, సుగాలితాండా, లకిబక్కిరెడ్డిగారిపల్లె, గొందిపల్లిలలో ఇంటింటా తిరిగి ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చంద్రప్రకాష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మహమ్మద్‌రఫీ, టీడీపీ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, యువగళం సభ్యుడు సాయిప్రసాద్‌రెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ ఖాదర్‌బాషా, మహిళా పోలీస్ జ్యోతి, టీడీపీ నాయకులు శివశంకర, బాలాజీ, పద్మనాభయ్య, ఫక్కీర్‌బాషా, మహమ్మద్, ఫీల్డ్ అసిస్టెంట్ వీరాంజనేయులు, ఎస్టీ నాయకులు నాగేశ్వర్‌నాయక్, మల్లేశ్వర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల స్వచ్ఛతా ప్రతిజ్ఞ



వైవీయూ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:

యోగి వేమన విశ్వవిద్యాలయంలోని జాతీయసేవా పథకం విభాగం -9 ఆద్వర్యంలో కో ఆర్డీనేటర్ డాక్టర్ కనుసు శ్రీనివాసరావు పర్యవేక్షణలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం పెండ్లిమర్రి మండలం ఇసుకపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థులంతా మానవ హారంగా నిలబడి ప్రతిజ్ఞ (స్వచ్ఛత) చేశారు. పాఠశాల ఆవరణంలో ప్లాస్టిక్, చిత్తు కాగితాలు సేకరించారు. గ్రామంలో వీధులలో విద్యార్థుల నినాదాలు పలువురికి స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. జాతిపిత మహాత్మగాంధి 150వ జయంతిలో భాగంగా ఈనెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ఆయనకు గుర్తుగా రోజుకో కార్యక్రమం నిర్వహిస్తున్నామని కనుసు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. అపర్ణ, ఉపాధ్యాయులు ఎస్. వీరుగోపాల్‌రెడ్డి, విద్యార్థులు, విశ్వవిద్యాలయ కంప్యూటర్ సైన్సు విభాగ వలంటీర్లు, అకడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ పి. కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

వీరబల్లి, సెప్టంబర్ 22, ప్రభాతవవార్త :



మండలంలోని ప్రజల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని రాజంపేట టిడిపి ఇన్‌చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం తెలిపారు. తెలుగు దేశం ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్బంగా ప్రభుత్వం ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ప్రజా దర్బార్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్దివీడు పంచాయితీలోని రెడ్డివారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం హాజరయ్యారు. అయితే ఏ ఒక్క అధికారి ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు. స్థానిక టిడిపి మండల నాయకులు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి, తాటిగుట్ల సురేంద్ర రెడ్డిలు శాలువా కప్పి గజమాలతో సాగర స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి అధికారులు ప్రజలకు పలుకుతున్నారా లేదా అని ప్రజలను అడిగారు. ఏ అధికారి అయినా, స్పంధించకుంటే ఉపేక్షించేది లేదన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే ఇలా సభలు నిర్వహిస్తే అధికారులు రాకపోవడంపై ఆయన మండిపడ్డారు. మహిళలు ఎక్కువ సంఖ్యలో హాజరు కావడం గమనించి వారి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగారు. అందుకు వారిలోంచి పెద్దివీడు పెద్ద హరిజనవాడకు చెందిన మహిళలు తమ గ్రామానికి త్రాగు నీరు లేదని తాము నీటి కోసం నానా అవస్థలు పడుతున్నామని, దాహార్తిని తీర్చాలని వేడుకున్నారు. ఆయన స్పందిస్తు వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శాస్వత పరిష్కార దిశగా అడుగులు వేస్తామని ప్రస్తుతానికి తాత్కాలికంగా ఆ గ్రామానికి త్రాగు నీటి కోసం అధికారులతో మాట్లాడి ట్యాంకర్లతో నీటి ఎద్దడిని తీరుస్తామన్నా వీరబల్లి మండల ప్రజల కష్టాలను, అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానన్నారు. అనంతరం టిడిపి మండల నాయకుడు తాటిగుట్ల శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలోని అధికారులు ప్రస్తుత ప్రభుత్వ విధానాలకు అనువుగా ఉన్నారా లేదా అని ప్రజలను ప్రశ్నించారు. ఏ అధికారి అయినా ప్రజల సమస్యలు పట్టించుకోకుండా ఉంటే తవ వద్దకు తెస్తే న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు తాటిగుట్ల సురేంద్ర రెడ్డి, సర్పంచులు నేతి ఆంజనేయులు, సోమారపునాగార్జునా చారి, అంజి, సొసైటీ అధ్యక్షుడు కల్లూరి రామ్మోహన్ రెడ్డి, టిడిపి నాయకులు పద్మనాభ రెడ్డి, బిసి నాయకుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి

పెనగలూరు, సెప్టంబర్ 22, ప్రభాతవవార్త :



మండల కేంద్రంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలలో భాగంగా ఎంపీడీఓ వరప్రసాద్ ఆదేశాను శారం ఆ గ్రామ పంచాయితీ కార్యదర్శి సుబ్బరాయుడు గ్రామంలోని ప్రతి అంగడికి వెళ్లి సుబ్రత పరిశుబ్రత గురించి స్వచ్ఛత హీ సేవ గురించి వివరించారు. ముఖ్యంగా గ్రామంలోని చికెన్, మటన్, టీ, టిఫెన్, మిఠాయి అంగళ్ల వద్దకు వెళ్లి వారి వద్ద వ్యర్థ పదార్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయరాదని తెలిపారు. తమ పరిసరాలను పరిశుబ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు, కొట్ల యజమానులకు సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు.

## నేడు మంత్రి నిమ్మల రామానాయుడు మదనపల్లెకు రాక

**మదనపల్లె, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :**

రాష్ట్ర జలవనరులశాఖామంత్రి నిమ్మల రామానాయుడు సోమవారం ఉదయం 9గంటలకు మదనపల్లెకు విచ్చేయనున్నారు. ఆదివారం రాత్రి హార్సిలీహిల్స్‌లో బస చేసి ఉదయాన్నే కురబలకోట మండలం దొమ్మన్నబావి వద్ద ఉన్న హంద్రీ నీవా కాలువను పరిశీలించనున్నారు. అనంతరం మదనపల్లె వద్ద ఉన్న చిప్పిలి సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకును పరిశీలించనున్నారు. అనంతరం రోడ్డు మార్గాన కుప్పం బ్రాంచ్ కెనాల్‌ను పరిశీలించి కుప్పంకు వెళ్ళనున్నారు. ఈ మేరకు ఆయాశాఖల అధికారులు మంత్రిపర్యటకు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఇది మంచి ప్రభుత్వంపై సర్పంచ్‌చే ఇంటింటా స్టిక్కర్లు

**మదనపల్లె, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :**



ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆదివారం కురవంక గ్రామంలో సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో ఇంటింటా స్టిక్కర్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వందరోజులు పూర్తి అయిన సందర్భంగా కురవంక సచివాలయ పరిధిలో ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేసి నూరురోజుల పాలనను వివరించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ గ్రామంలో ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ షబానా, వార్డు మెంబర్లు నాగరాజు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## లడ్డూ ప్రసాదంలో కల్తీ చేసిన వారిని శిక్షించాలి

**మదనపల్లె, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :**



తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షులు పులి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆంజినేయస్వామి ఆలయం వద్ద వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రసాదం లడ్డూలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వును కలపడం హిందూ మతానికి అవహేళన చేయడమేనని హిందూ సాంప్రదాయలను సనాతన ధర్మాన్ని భ్రష్టుపట్టించాలని చూసిన వారిని ప్రతి ఒక్కరిని శిక్షించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఘటనపై విచారన జరిపి శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకిసంఘం నాయకులు సద్దల జయసింహ, మంజుల, జగన్, రెడ్డిశేఖర్, రామక్రిష్ణ, నరసింహులు, గంగాదర్ పాల్గొన్నారు.

## వందరోజుల్లో ప్రభుత్వం మంచే చేసింది

**మదనపల్లె, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :**



ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో రాష్ట్రానికి మంచి జరిగిందని రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు తెలిపారు. ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ నిర్మాణ పనులు ముమ్మరంగా చేపట్టేందుకు సోమవారం రాష్ట్ర జలవనరులశాఖామంత్రి నిమ్మల రామానాయుడు మదనపల్లెకు విచ్చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దొమ్మనభావి నుంచి మదనపల్లె మీదుగా హంద్రీనీవా కాలువ పనులను కుప్పం వరకు పరిశీలించనున్నారు. మార్గమధ్యంలోని చిప్పిలి, గుంటివారిపల్లె సమ్మర్ స్టోరేట్ ట్యాంకు పనులు పరిశీలించనున్నారు. తిరుమల లడ్డూ కల్తీ విషయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు శిక్షఫడే కాలం దగ్గరపడుతుందన్నారు. వందరోజుల పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత సిలెండర్ కల్పించనున్నారు. కార్యక్రమంలో దొరస్వామినాయుడు, సోము, ప్రసాద్ పాల్గొన్నారు.

## 2029కి కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

**మదనపల్లె, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :**



2029 ఎన్నికల్లో ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రెడ్డిసాహెబ్ తెలిపారు. ఆదివారం రాయచోటిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు గాజుల భాస్కర్ ప్రమాణ స్వీకారానికి ఆయన వెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ కేంద్రంలో తృట్టిలో కేంద్రంలో అధికారం చేజార్చుకొందన్నారు. కూటమి ప్రభుత్వం వల్ల ప్రజలు విసుగుచెంది వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించి ప్రధానిగా రాహుల్‌గాంధీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షున్ని ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి ఎల్.తులసీరెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు అల్లాభక్షు, నియోజకవర్గ మండల నాయకులు తాళ్ళబాషా, మీనాకుమారి, ఈశ్వరమ్మ, మహమ్మద్ అలీ, నాగరాజు, శరత్‌కుమార్‌రెడ్డి, సలీం తదితరులు పాల్గొన్నారు.

## నాస్కాంతో మిట్స్ ఎంఓయు

**కురబలకోట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :**



నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ (నాస్కాంతో) మిట్స్ కళాశాల అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకొందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ ఒప్పందంతో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం ద్వారా నైపుణ్యాన్ని పెంచేందుకు దోహద పడుతుందని ఆయన తెలపారు. ఐటి, సాఫ్ట్‌వేర్‌ల పరిస్థితులఅభివృద్ధి చెందుతున్న ఆసకాలకు అనగుణంగా సెట్లును మెరుగుపరచడానికి ఈ సహకారం అందించబడుతుందని ఆయన తెలిపారు.

## సుపరిపాలనే సిఎం చంద్రబాబుధ్యేయం

**కురబలకోట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :**



రాష్ట్రంలో ఆర్థికసంక్షోభం ఉన్నప్పటికి ప్రజలకు మెరుగైన పాలన అందించడమే సిఎం చంద్రబాబునాయుడు ధ్యేయమని మండల సీనియర్ నాయకులు జంగా రాఘవరెడ్డి అన్నారు. కనసానివారిపల్లె గ్రామ సచివాలయంలో మా మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్దులకు, వితంవులకు పెన్షన్లు పెంపు, అన్నా క్యాంటిన్లు, నిరుద్యోగ యువతకు డిఎస్‌సి, ధాన్యం కొనుగోలు చేసిన రైతలకు డబ్బులు జమ, వరదబాదితులకు చేయూత వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. వందరోజుల్లో పూర్తియిన సందర్భంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అధికారులు, నాయకులతో సమన్వయం చేసుకొని అమలు చేయడం జరుగుతోందన్నారు. వందరోజుల పాలన గురించి గ్రామాల్లో ప్రజలకు కార్యకర్తలు, పార్టీశ్రేణులు తెలియజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వైజి.సురేంద్ర, నాయకులు గడ్డం నరసింహులు, ఎంపిడిఓ హరనారాయణ, ఎంఈఓ-2 శ్రీనివాసులు, సెక్రటరీ చంద్రకళ, విఆర్ఓ రవీంద్ర, సుధాకర్‌రెడ్డి, భయ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూ కల్తీ చేసిన వారిని శిక్షించాలి

**కురబలకోట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :**



తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మండల టిడిపి సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, గడ్డం నరసింహులు, డిఆర్.వెంకటరమణారెడ్డి, శివనారాయణలు డిమాండ్ చేశారు. ఆదివారం వారు జంగావారిపల్లెలోని స్వగృహంలో మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష ద్యైవం శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రసాదం లడ్డూలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వును కలపడం హిందూ మతానికి అవహేళన చేయడమేనని హిందూ సాంప్రదాయలను సనాతన ధర్మాన్ని భ్రష్టుపట్టించాలని చూసిన వారిని ప్రతి ఒక్కరిని శిక్షించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఘటనపై విచారణ జరిపి శిక్షించాలన్నారు.

## నిమ్మనపల్లె మండలంలో మా మంచి ప్రభుత్వం

**నిమ్మనపల్లె, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :**



జిల్లా ప్రభుత్వ ఆదేశ్యాల మేరకు జిల్లా మండల ఏపిఎం రజనీ కుమారి ఆదివారం మా మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బండ్లపై గ్రామ పంచాయితీలో ఇంటింటా తిరిగి మామంచి ప్రభుత్వం స్టిక్కర్లను ఇండ్లకు అతికిండంతో పాటు వందరోజుల్లో ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలపై గ్రామాణీలకు వివరించారు.

## తమలపాకు పండింది..



**అమ్మాయి అరచేయి..** ఎర్రగాపండి కనిపిస్తోంటే ఎంత అందమో కదా! వేడుకలప్పుడు చేతిపై ఆ అందం లేకపోతే బోసిపోయినట్లే అనిపిస్తుంది. కానీ అస్తమానం గోరింటాకేకావాలంటే చాలామందికి కష్టమే. అయితే తమలపాకు తెచ్చేసుకోండి. దానితోనూ అరచేత ఎర్రదనం పండించుకోవచ్చు.

ఎలాగంటే తాజా తమలపాకులు ఓ పది తీసుకుని, కాడలు తీసేయండి. వాటికి అరస్పూను చొప్పున పసుపు, సున్నం కలిపి, మెత్తగా మిక్సీ పట్టండి. నీళ్ల కలపొద్దు, నిల్వ ఉన్న ఆకుల్నీ వాడొద్దు. తరవాత రసాన్ని వడకట్టి, బాగా ఎర్రగా ఉన్న కుంకుమ కలుపుకోవాలి. ఆ మిశ్రమంతో చేతిపై నచ్చిన డిజైను వేసు కోండి. ఆరిన తరువాత కడిగేసి చూసు కోండి.



అచ్చమైన గోరిం టాకు లాగే పండుతుంది. మొత్తం ప్రక్రియకు ఎక్కువ సమయం కూడా పట్టదు. కావాలంటే ప్రయ

## బర్నవుట్ అవుతున్నారా ?

**ఆఫీసు వర్క్ చేస్తున్నప్పుడు ఆకస్మాత్తుగా మధ్యలో పని ఆపేయాలనిపిస్తుంది. రొటీన్‌గా అనిపించి తీవ్ర ఒత్తిడికి లోనవుతుంది. దీన్నే బర్నవుట్ అంటున్నారు నిపుణులు. ఇందులోంచి బయటపడే మార్గాలను సూచిస్తున్నారు.**



ప్రస్తుతం పనిలో వేగాన్ని పెంచుకోవడం అనివార్యమైంది. పోటీ కూడా పెరిగింది. అయితే ఈ వేగానికి అతిచేరువలోనే బర్నవుట్ పొంచి ఉంటుంది. ఈ రెండింటి మధ్య సన్నని గీత ఉంటుంది. మొత్తం పనిని వేగంగా పూర్తిచేయాలని ప్రయత్నిస్తూ, తెలియకుండానే మెదడుకు ఒత్తిడి కలిగిస్తాం. పనిలో ఇలా కాస్తంత కూడా విరామం లేకుండా నిరంతరం వేగంగా కొనసాగించుకుంటూ పోతే క్రమేపీ అది అలసట. ఒత్తిడికి దారి తీస్తుంది. దీంతో పనిపే నిర్లిప్తత మొదలవుతుంది. అశ్రద్ధచేస్తే ఈ స్థితి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు దారితిసే ప్రమాదం ఉంది.

**విభజించాలి:** విధుల్లో భాగంగా ఉత్పాదకత పెరిగేలా జాగ్రత్త పడుతూనే ప్రాముఖ్యతను బట్టి పనులను విభజించగలిగే నైపుణ్యాలను పెంచుకోవాలి. ఇతరులు చేయగలిగేవాటిని వారికే అప్పగించాలి. వాటిని పర్యవేక్షిస్తే పనిభారం తగ్గుతుంది. మానసిక ఒత్తిడి దూరమవుతుంది.

**తక్షణం కాకపోతే..** కొన్ని పనులు ముఖ్యమైనవే అయినా.. వెంటనే చేయాల్సిన అవసరం ఉండదు. దీర్ఘకాలిక లక్ష్యాలు కోసం పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులుంటాయి. వీటిని వ్యూహాత్మకంగా, ప్రణాళికా బద్దంగా చేయాలి. దీనికంటూ రోజూ కొంత సమయాన్ని కేటా యించుకోవాలి. ప్రశాంతంగా పూర్తి చేసే పనుల్లో సత్ఫలితాలుంటాయి.

**ప్రతిరోజూ..** ఆఫీసుకు రాగానే ఆ రోజు చేయాల్సిన పనులను అత్యవసరం, అవసరం అంటూ విభజించుకోవాలి. వాటిని ప్రణాళికమేరకు

## పిల్లలు బొమ్మలు వేస్తున్నారా!

అక్షరాలు రాకపోయినా పిల్లలు బొమ్మలు గీయడం, రంగులు వేయడం వంటివి ఎంచక్కా చేసేస్తారు. ప్రీస్కూల్లోనే వీళ్లకి ఇవి పరిచయం అవుతున్నాయి. అంటే పెన్సిల్ ఎంతముఖ్యమో రంగు పెన్సిళ్లే, క్రేయాన్లూ అంతే అవసరమనేగా! మనమేమో. అరెరె ఎంత చక్కగా బొమ్మలు గీస్తున్నారో, ఎంత ముచ్చటగా రంగులద్దుతున్నారో అని పెద్ద పెద్ద కలరింగ్ బాక్సులు కొని తెచ్చేస్తాం. వాళ్లేమో అన్నింటినీ కలగాపులగం చేస్తారు. అంతటితో ఆగుతారా? ఎంత ఖర్చు పెట్టి కొన్నవైనా వాళ్లకి కొద్దిరోజుల్లోనే బోర్ కొట్టేస్తాయి. వాటిని విరిచేయడం, పడేయడం సరేసరి. ఇక్కడ రంగు లేకపోయినా మళ్లీ బాక్సు అంతా కొనాల్సిందే ఆ పాత వాటిని



వేయడానికి మళ్లీ ఓ డబ్బా వెతకాలి. ఎందు కొచ్చిన శ్రమ ఇదంతా? పైగా డబ్బులూ వృథా వీటన్నింటికీ 'మినీ'నే ఉపాయం. ఏం లేదండీ.. కలర్ పెన్సిళ్లు, క్రేయాన్స్ చిట్టి సైజుల్లో దొరుకుతాయి. వాటిని తెచ్చేయండి. ఇవైతే చక్కగా డబ్బాల్లోనూ వస్తాయి. పనయ్యాక



వాళ్లే దానిలో సర్దుకుంటారు. ఖర్చూ తక్కువే కాబట్టి, పోగొట్టినా, బోర్ కొట్టాయన్నా కొనడానికి మనకీ ఇబ్బంది అనిపించదు ఏమంటారు?

## గోధుమ మిఠాయి

**కావలసినవి :** గోధుమపిండి-ఒకటిన్నర కప్పు, పాలపొడి-కప్పు, నెయ్యి-టేబుల్‌స్పూన్, వేడి పాలు-ముప్పావు కప్పు, బేకింగ్ పౌడర్- అర చెంచా, నూనె-వేయించేందుకు సరిపడా, పంచదార-2 కప్పులు, యాలకులు-3, జీడిపప్పు, బాదం, పిస్తా పలుకులు-పావు కప్పు.



**తయారీ :** వెడలానపటి గిన్నెలో గోధుమ పిండి, పాలపొడి, బేకింగ్ పౌడర్ వేసి, వేడి పాలతో కలపాలి. బాగా కలిపి, పిండి మెత్తగా అయ్యిందనుకున్నాక మందమైన చపాతీలా ఒత్తుకోవాలి. సీసా మూత సాయంతో చిన్న చిన్న వృత్తాల్లా కట్ చేయాలి. వీటిని కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చే వరకూ వేయించాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో పంచదార, యాలకులు, రెండు కప్పుల నీళ్ల పోసి.. రెండు నిమిషాలు మరిగించి దించాలి. వేగిన సర్కిల్స్‌ను ఈ పాకంలో వేసి, రెండు గంటలు నాననివ్వాలి. వాటి మీద డ్రైఫ్రూట్స్ పలుకులు చల్లితే సరి రుచికరమైన గోధుమ మిఠాయి రెడీ.

## దానాలు ఫలించాలంటే..

దానం ఓ మహోత్తర కార్యం. నువ్వు ఏ దానం అయినా చేయి కాని కుటుంబ అవసరాలు, నీ జీవితానికి సంబంధించినవి తీర్చుకుని దానం చేయి. అలా కాకుండ కొంత మంది మాకు దానం చేస్తే పుణ్యం వస్తుంది. మేము స్వర్గ సుఖాలు పొందవచ్చని మూఢంగా దానాలు చేస్తుంటారు. కుటుంబంలో కొడుకులు కావొచ్చు. కూతుర్లు కావొచ్చు వాళ్ల అవసరలకు కొంత మంది, వాళ్లు అనారోగ్యంగా ఉన్నా ఖర్చు పెట్టరు. వేలకు, వేలు వివిధ సంస్థలకు డబ్బు దానం చేస్తుంటారు. అది వారి సొంత డబ్బు అయినా ఎంతో కొంత కుటుంబ అవసరాలకు ఉంచుకుని దానం చేస్తే బాగుంటుంది. ఇది కొంత మందికి నచ్చదు. అందుకే హతమార్చడం చేస్తున్నారు. ఉదాహరణకు ఓ ముదుసలికి నెల, నెల ప్రభుత్వ పింఛను వస్తుంది. ఆవిడను కొడుకు,కోడలు తరిమివేశారు. కూతురు ఇంటికి వచ్చినా ఆమె చేసే దానాలకు అంతులేదు కూతురు అనారోగ్యంగా ఉన్నా, ఏమి పట్టనట్లుగా డబ్బు దానం చేస్తుడటం ఆమె మూర్ఖత్వం. అట్టి దానాలు ఎప్పటికి ఫలించవు. వీళ్లేమో మేము దానాలు చేశాం మాకు పుణ్యం వస్తుంది అనుకుంటారు. నిజానికి వారు పాపం మూట గట్టుకుంటారు. మా డబ్బు పేదలకు చేరుతుంది కదా అనుకుంటారు. కానీ నీకు అన్ని సమకూర్చే నీ వాళ్లకు నీవు ఏమి ఖర్చు పెట్టవు. నేను అంత చేశాను, ఇంత చేశాను అని వాళ్లకు మనసులో ఉండొచ్చు కాని ఏవి నీకు మంచి జరగదు. అవసాన దశలో నీవు నీ కుటుంబ సభ్యులు, వాళ్ళ రోగాలకు డబ్బు ఖర్చు పెడితే అదే నీకు పుణ్యం. నువ్వు చేసేది దానం అయినా, ఆ దానంలో నీ వాళ్ల కూడ ఉన్నారు. నీ వాళ్లకు ఖర్చు పెడితే ఆ పన్నులకు పెట్టినట్లే. ఇప్పటికైనా ఎవరైనా డబ్బు దానం చేయాలిసివస్తే ముందు కుటుంబ అవసరాలు, తర్వాత దానలు చేస్తే అనంత ఫలితం వస్తుంది.



భగవంతుడు కూడ వున్న దానిలో కొంచెం నాకు ఇస్తే నీకు పుణ్యం కలుగుతుంది అని మన పురాణ గ్రంథాలలో, వివిధ మత నగ్రంధాలలో కూడ ఉంది. మొత్తానికి వున్న దానిలో దానంచేస్తే కలిగే ప్రయోజనాలు ఎన్నో.

## ఇవి పంచుకుంటున్నారా..

**ఆపాదమస్తకం అందంగా మెరిసిపోవలని అందరికీ ఉంటుంది. అందుకోసం మేకప్‌ను కూడా ఆశ్రయిస్తూ ఉంటాం. ఈ క్రమంలో కొందరు మేకప్ ఉత్పత్తులు అందులో ఉపయోగించే బ్రష్‌లను సైతం ఇతరులతో పంచుకొంటూ ఉంటారు. మీరూ అంతేనా? అయితే జాగ్రత్త! అలా చేయడం వల్ల చర్మానికి హాని కలిగే అవకాశాలు చాలానే ఉన్నాయంటున్నారు నిపుణులు. మరి, సౌందర్య సంరక్షణలో భాగంగా ఏయే ఉత్పత్తులను ఇతరులతో పంచుకోకూడదో తెలుసుకుందామా..**

స్నేహితులు లేదా బంధువుల్లో ఎవరివైనా లిప్‌స్టిక్/లిప్‌గ్లాస్/ మేకప్ నరబష్.. ఇలా ఏది కనిపించకపోయినా వెంటనే పక్కనున్న వాళ్లు ఇదిగో.. నాది తీసుకో అంటూ అందించడం లేదంటే మనమే వాళ్లను అడగడం సర్వసాధారణమే. అయితే ఆ క్షణానికి అందంగా కనిపించడానికి అది ఉపయోగ పడినా ముందు ముందు మాత్రం సౌందర్యపరంగా చాలా నష్టాలే ఎదుర్కోవాల్సి రావచ్చు. అందుకే సౌందర్య సంరక్షణలో భాగంగా కొన్ని ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.







## ప్రతిష్టాత్మక ఆస్కార్ అకాడమీలో చేరాలంటూ..



**భార్యాభర్తలిద్దరి అభిరుచులు కలవడం చాలా అరుదు. అందులోనూ ఇద్దరి కెరీర్ ఒక్కటే అయినా..ఎక్కడో ఒక చోట అభిప్రాయ భేదాలు వస్తుంటాయి. కానీ అభిరుచులతో పాటు అభిప్రాయాలూ కలిస్తే అదే రాజమౌళి-రమా రాజమౌళి అను బంధం అవుతుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో 'ది మోస్ట్ వాంటెడ్ కాస్ట్యూమ్ డిజైనర్‌గా పేరు తెచ్చుకున్న రమ. మిసెస్ రాజమౌళిగానే కాదు. తనకంటూ ప్రత్యేకతను సృషించుకున్నారు. భర్త కలల ప్రాజెక్టుల్లో బాగమవుతూ ఆయన విజయాల్లో భాగం పంచుకుంటూ అసలు సిసలైన అర్థాంగిగా పేరు తెచ్చుకున్నారు. ఇలాంటి ఆదర్శ దంపతులు ఇప్పుడు మరో ఘనతనూ కలిసే పంచుకన్నారు. ప్రతిష్టాత్మక ఆస్కార్ అకాడమీలో చేరాలంటూ ఈ ఏటి ఆహ్వానం అందుకున్నారు. కాస్ట్యూమ్ డిజైనర్ జాబితాలో రమ, దర్శకుల కేటగిరీలో రాజమౌళికి ఈ అరుదైన గౌరవం దక్కింది. ఈ నేపథ్యంలో రాజమౌళి జీవన సహచరిగా, కాస్ట్యూమ్ డిజైనర్‌గా.. తన అనుభవాల్ని ఇలా నెమరువేస్తున్నారు రమా రాజమౌళి.**

**కాస్ట్యూమ్ డిజైనర్ అవ్వాలనుకోలేదు....** కాస్ట్యూమ్ డిజైనింగ్..పెళ్లయ్యాకే ఈ మాట తొలిసారి విన్నా. నేనెప్పుడూ ఫలానా కెరీర్లో సెటిలవ్వాలని అనుకోలేదు. నాకు అంత పెద్ద పెద్ద ఆశలు, ఆశయాలు కూడాలేవు. గృహిణిగా ఉంటే చాలనుకునేదాన్ని. పెళ్లయ్యాక నందితో కలిసి షూటింగ్స్‌కి వెళ్లేదాన్ని. సెట్స్‌లో కూర్చున్నప్పుడు నటీనటుల దుస్తుల విషయంలో చిన్న చిన్న సలహాలిస్తుండేదాన్ని. అవి నందికి బాగా నచ్చేవి. స్టూడెంట్ నం.1 సినిమా కోసం కాస్ట్యూమ్స్ షాపింగ్‌కి నేనూ వెళ్లాను. అందులోని నటీనటుల పాత్రలకు సన్నివేశాల్ని బట్టి అవి సూటవుతాయి. ఇవి బాగుంటాయి అని చెప్పేదాన్ని అలా కాస్ట్యూమ్ ఎంపికపై నాకు తెలియకుండానే ఇష్టం పెరిగింది. ఈ క్రమంలో నంది కూడా నన్ను ప్రోత్సహించేవాడు. కాస్ట్యూమ్ డిజైనింగ్ చాలా ఈజీ అని వెన్నుతట్టేవాడు. ఆపై 'సింహాద్రి' సినిమా కాస్ట్యూమ్స్ విషయంలో మరింత ఎక్కువగా ఇన్వాల్వ్ అయ్యాను అయితే నేను పూర్తి స్థాయి కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేసిన తొలి చిత్రం 'సై' చిన్నప్పట్నుంచి నేను అమర్‌చిత్ర కథ పుస్తకాలు ఎక్కువగా చదివేదాన్ని. అందులోని చిత్రాలు, పాత్రలు ధరించే దుస్తులు నన్నెంతగానో ఆకర్షించేవి. వీటి స్ఫూర్తితోనే 'మగధీర'లో కొన్ని కాస్ట్యూమ్స్ డిజైన్ చేశాను. ఇక నేను డిజైన్ చేస్తూ పాత్రలన్నింటిలోకెల్లా నాకు నచ్చింది శివగామి కాస్ట్యూమ్సే!

**చీరే నా కాస్ట్యూమ్!....** సినిమాకు కాస్ట్యూమ్స్ డిజైన్ చేసేటప్పుడు పాత్ర, పాత్ర చేస్తున్న వ్యక్తి, ఈ నేపథ్యం.. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొనే కాస్ట్యూమ్స్ డిజైన్ చేస్తుంటా. చేసే పనిని ఎంజాయ్ చేయడం నా కిష్టం. అంతేకానీ ఒత్తిడిగా ఫీలవ్వను. ఆపై ఇతరుల మాటలూ పట్టించుకోను ఇక చాలా మంది నన్నో ప్రశ్న అడుగుతుంటారు. ఇన్ని విభిన్న కాస్ట్యూమ్స్ డిజైన్ చేసే మీకు ఇష్టమైన కాస్ట్యూమ్ ఏంటి? అని! నాకు చీరలంటే చాలా ఇష్టం. ఏ చిన్న సందర్భమైనా చీరకట్టుకే ప్రాధాన్యమిస్తాను.

**బులితెర పైనా! ...** చాలామంది నేను కాస్ట్యూమ్ డిజైనర్‌గానే తెలుసు. కానీ నటనలోనూ నాకు ప్రవేశం ఉందని తెలిసిన వాళ్లు చాలా తక్కువమంది ఉంటారు. నటిగా నాకు ఆ అవకాశం ఇచ్చింది 'అమృతం' సీరియల్ ఇందులో ఒక ఎపిసోడ్‌లో న్యూస్ రీడర్‌గా కనిపిస్తా. మరో ఎపిసోడ్‌లో నాకు ఇష్టమైన గృహిణి పాత్రలో నటించా. భార్య భర్తలంటే మనసులే



కాదు. అభిరుచులు, అభిప్రాయాలూ కలిసినప్పుడు అది అందమైన బంధంగా మారుతుందనేది నా నమ్మకం. చాలమంది మా ఇద్దరి మధ్య ఓ పెద్ద ప్రేమకథ ఉందనుకుంటారు. కానీ అలాంటిదేదీ లేదు. మా లవ్‌స్టోరీ చాలా సింపుల్. కీరవాణి కజిన్ రాజమౌళి. నా సోదరి వల్లితో కీరవాణి పెళ్లి జరిగింది. అప్పుడే రాజమౌళికి, నాకు పరిచయం ఏర్పడింది. మాది తొలి చూపు ప్రేమ కాదు. ఎన్నో ఏళ్లుగా మా మధ్య ఉన్న పరిచయమే మమ్మల్ని ఒక్కటి చేసింది. నేను స్ట్రాంగ్ ఉమన్‌ని! మా అమ్మ సింగిల్ మదర్. నేను, వల్లి చిన్నతనంలో ఉన్నప్పుడే మా నాన్న పోయారు. మమ్మల్ని పెంచడానికి తనెంతో కష్టపడింది. తను జీవితానికి ఎదురీదడం చూసి మేమూ స్ఫూర్తి పొందాం. మమ్మల్నీ ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా ఉండేలా పెంచింది. ఇలా అమ్మ ధైర్యం, దృఢత్వమే మా ఇద్దరికీ వచ్చాయి. కాస్ట్యూమ్ డిజైనర్‌గా కెరీర్‌కి ఎంత ప్రాధాన్యమిస్తానో.. ఇల్లాలిగా, భార్యగా, తల్లిగా ఉండడానికీ అంతే ఇష్టపడతా!

## నింగినంటుతోన్న నిత్యావసర ధరలు



**వేంపల్లె, సెప్టెంబరు 22, ప్రభాతవార్త ః**

మోదీ ప్రభుత్వం వంటనూనెలపై దిగుమతి సుంకం పెంచడం ద్వారా వంటనూనెల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పామాయిల్ మీద దిగుమతి సుంకాన్ని 27.5శాతం విధించడం ద్వారా లీటరుపై రూ.20 ధర పెరిగిందన్నారు. సన్‌ఫ్లవర్ దిగుమతి సుంకాన్ని 13 నుండి 35.5శాతానికి పెంచడం ద్వారా లీటరుపై రూ.39 పెరిగిందన్నారు. కందిపప్పు, ఎండుమిర్చి, చింతపండు, వెల్లుల్లి, తదితర నిత్యావసర ధరలు పెరిగాయని అన్నారు. వంటింటి బడ్జెట్ ఒక్కసారిగా పెరగడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు విలవిల్లాడుతున్నారని ఆయన అన్నారు. దీనికి వికసిత భారత్ అంటారా? లేక విషాదభారత్ అంటారా మోదీ గారు అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ఒట్టిమాటలు కట్టిపెట్టి ధరల నియంత్రణ మీద దృష్టి పెట్టాలని తులసిరెడ్డి సూచించారు.

## రైతుబజారు తెరవాలని ఆదేశాలు ఇవ్వడంపై హర్షం

**వేంపల్లె, సెప్టెంబరు 22, ప్రభాతవార్త ః**



ఐదు మండలాలకు కూడలి ఉన్న వేంపల్లెలోని రైతుబజారును తెరవాలని జిల్లా జాయింట్ కలెక్టరు అదితిసింగ్ ఆదేశాలు ఇవ్వడంపై వేంపల్లె భాజపా నేతలు హర్షం వ్యక్తం చేశారు. వేంపల్లెలోని ప్రయివేటు స్థలంలో ఉన్న కూరగాయల మార్కెట్‌ను రైతు బజారులోకి మార్చాలని జిల్లా జాయింట్ కలెక్టరు ఆదేశించారని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆరుగాలం కష్టపడే రైతులు తాము పండించిన పంటను దళారులకు కాకుండా నేరుగా వినియోగదారులకు అమ్ముకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రూ.1.20కోట్ల వ్యయంతో రైతుబజారు నిర్మించిందన్నారు. అయితే ఇక్కడి అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతుబజారు ప్రారంభానికి నోచుకోకపోవడంతో ఈనెల 18న భాజపా, రైతులతో కలిసి రైతుబజారు ప్రారంభించాలని కోరుతూ రైతుబజారు ఎదుట నిరసన వ్యక్తం చేశామని తెలిపారు. ఇందుకు స్పందించిన జిల్లా జాయింట్ కలెక్టరు రైతులు, ప్రజలు ఇబ్బందులు పడకుండా రైతుబజారు తెరవాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. గ్రామ పంచాయతీ, మార్కెటింగ్ శాఖ అధికారులు వెంటనే జేసీ ఆదేశాలను అమలు పరిచి రైతుబజారును వినియోగంలోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ మెంబరు రామచంద్రారెడ్డి, లక్ష్మిరెడ్డి, బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్‌కుమార్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు దశరథ, మునగల చంద్ర, చరణ్, జనసేన నాయకులు సొక్కం మల్లికార్జున, దేవా ఆకాష్ పాల్గొన్నారు.

## ప్రవక్త మార్గం ఉత్తమం..

**కడప కార్పొరేషన్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**



ప్రవక్త మార్గం ఉత్తమమైందని, ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిన మార్గంలో నడిచి పుణ్యకార్యాలు చేయాలని కడప మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా పేర్కొన్నారు. మిలాదున్నబీ సందర్భంగా ఆదివారం కడప నగరంలోని 28వ డివిజన్‌లో గాజుల వీధిలో పఠాన్ అల్లా బకాష్ ఆధ్వర్యంలో బార్మే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరీఫుల్లా మాట్లాడుతూ ముస్లింలు తమ వంతుగా పేదలకు సహాయపడుతూ వారి కష్టసుఖాల్లో ఉండాలని ప్రవక్త బోధించారన్నారు. పేద ప్రజలకు ధనవంతులుగా ఉండేవారు తమ వంతుగా పేదలకు సహాయపడుతూ వారి కష్టసుఖాల్లో ఉండాలని ప్రవక్త బోధించారన్నారు. పేద ప్రజలకు ధనవంతులుగా ఉండేవారు. తమ వంతుగా ఎప్పుడు సహాయపడుతూ ఉండాలని అలాగే ప్రవక్త సూచించిన మార్గంలో నడిచి పుణ్యకార్యాలు చేపట్టాలని ఆయన సూచించారు. ప్రవక్త సూచించిన మార్గంలో నడవాలని ఆయన తెలిపారు. మౌల్వీ న్యామతుల్లా, అబ్దుల్లా, మొహమ్మద్ అలీ, సాదక్, సమీర్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మహిళ మృతి

**సిద్దవటం, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**

సిద్దవటం మండలం కడప - చెన్నై రహదారి మాధవరం-1 గ్రామ పంచాయతీ పార్వతీపురానికి చెందిన ఎం.లక్ష్మీదేవి(48) అనే మహిళ తన ఇంట్లో కావాల్సిన వస్తువులను తీసుకొని శనివారం రాత్రి 8 గంటల సమయంలో వస్తూ ఉండగా మోటారు సైకిల్‌లో ఒక వ్యక్తి అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి మహిళను ఢీకొన్నాడు. దీంతో మహిళకు తీవ్ర గాయాలై కుప్పకూలిపోయింది. ఆ ప్రాంతవాసులు మెరుగైన వైద్యం కోసం 108లో కడప రిమ్స్‌కు తరలించారు. రిమ్స్ వైద్యుల సూచనల మేరకు కడపలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందించారు. అక్కడ పరిస్థితి విషమంగా ఉండడంతో వేలూరుకు రెఫర్ చేశారు. మహిళ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో శనివారం రాత్రి 10 గంటలకు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పంచనామా నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. స్థానిక మండల ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో జరిగిన ఘటనపై కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నారు.

## కొవ్వు కలిపిన నెయ్యితో ప్రసాదాలా?



**సిద్దవటం, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**

పవిత్రమైన తిరుమల తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని జంతువుల కొవ్వుతో అపవిత్రం చేసిన వ్యవహారం హిందూ మనోభావాలు దెబ్బ తిన్నాయని తెదేపా రాజంపేట పార్లమెంటు కార్యదర్శి అండ్లూరి నాగమునిరెడ్డి శనివారం టక్కోలు గ్రామంలో తన నివాసంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ తప్పిదాల వల్ల తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు హిందూ దేవాలయాలపై అప్పటి సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఒంటెద్దు పోకడలతో నిర్వహిస్తున్నారని హిందూ దేవాలయాలు అంటే ఆయనకు ఎందుకు ఇంత నిర్లక్ష్యమని ఆయన మండిపడ్డారు. టీటీడీపై ఇంత అపచారామా? కొవ్వు కలిప నెయ్యితో ప్రసాదాలు చేశారని కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ల్యాబ్‌లో బట్టబయలు అయిందన్నారు. రివర్స్ టెండరింగ్ విధానమే శ్రీవారి లడ్డు ప్రసాదాల నాణ్యత విషయంలో కొంప ముంచిందని దీని వెనకాల వేల కోట్ల రూపాయలు వైసీపీ నాయకులుజేబులోకి పోయిందని దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.

## ప్రజలకు సేవ చేసి ప్రజల రుణం తీర్చుకుంటా

**కలికిరి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**



కలికిరి మండల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించి అదనపు సేవ చేసి కలికిరి మండల ప్రజల రుణం తీర్చుకుంటానని పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కలికిరి గ్రామ పంచాయతీ గుట్టపాలెం పంచాయతీలలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడతూ తమ నల్లారి కుటుంబానికి ఎన్నికల్లో గెలిచినా, ఓడినా తమ కుటుంబాన్ని ఎంతో ఆదరించారని తమ కుటుంబానకి అండగా నిలిచి ఇటీవల జరిగిన ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించడం జరిగిందన్నారు. కలికిరి మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరిస్తానన్నారు. మండల ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేరుగా తనను కలవచ్చున్నారు. అనంతరం మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజా దర్బార్ నిర్వహించారు. నేరుగా సమస్యలుంటే సమస్యలు తెలపాలని ఎమ్మెల్యే సూచించారు. పలువురు మహిళలు తమ గ్రామంలో మంచినీటి, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని వారు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కలికిరి పంచాయతీకి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేని కలికిరి మండల ఉపాధ్యక్షురాలు రెడ్డివారి గాయత్రి, కలికిరి పంచాయతీ సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్‌రెడ్డి కుమారుడు రెడ్డివారి యోగేశ్వర్‌రెడ్డి, కలికిరి ఇన్‌ఛార్జి సర్పంచ్ ఎల్లయ్య, ఈవో గురుమోహన్‌లు పుష్పగుచ్చం ఇచ్చి ఘన స్వాగతం పలికారు. గుట్టపాలెం పంచాయతీలో ఎమ్మెల్యేకి తెదేపా నాయకులు కంభం వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి తెదేపా అధికారంలోకి రాగానే సీఎం నారా చంద్రబాబునాయుడు అమలు చేసిన మెగా డీఎస్సీ గురించి, త్వరలో ప్రపారంభించనున్న మహిళలకు 3 సిలిండర్లు ఉచితం గురించి, అలాగే ఉచిత బస్సు సౌకర్యం, రూ.1000 నుంచి రూ.4వేలు పింఛను పెంచిన విషయం గురించి ప్రజలకు విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు నల్లారి లక్ష్మీకర్‌రెడ్డి, నల్లారి చంద్రకుమార్‌రెడ్డి, కలికిరి మండల అధ్యక్షుడు నిజాముద్దీన్, కలికిరి మండలం జనసేన అధ్యక్షులు అస్లాం, రాజంపేట టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, ఎంపీడీవో గంగయ్య, తహసీల్దారు మహేశ్వరీభాయ్, కలికిరి సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి, మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, కలికిరి మండలం టీడీపీ మైనార్టీ నాయకులు మున్వర్ అలీ, టీడీపీ ఉపాధ్యక్షులు రెడ్డప్పరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు ఎర్రంరెడ్డి, పీలేరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు అగస్త్యేశ్వర్, టీడీపీ ఎస్టీ నాయకులు శ్రీనివాసవర్మ, నాయకులు రాంబాబు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యల్లంపల్లెలో పైప్‌లైన్ పనులు ప్రారంభం

**కలికిరి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**



మర్రికుంటపల్లె పంచాయతీ పెద్దయల్లంపల్లెలో గత కొద్ది రోజులుగా పైపులైన్ మరమ్మతులకు గురై గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తింది. ఈ సమస్యను ప్రజలు స్థానిక సర్పంచ్ రెడ్డిరామ్ దృష్టికి తెచ్చారు. స్పందించిన సర్పంచ్ ఎంపీడీవో గంగయ్య దృష్టికి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణారెడ్డి దృష్టికి తెచ్చి గ్రామంలో పైప్‌లైను నిర్మాణ పనులు పూర్తి చేసి మంచినీటి సమస్య పరిష్కరించారు. దీంతో గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గాయత్రి, టీడీపీ నాయకులు ఒంబాల రెడ్డయ్య, వార్డుమెంబర్ ఏ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల పవిత్రతను కాపాడడంలో వైసీపీ ఘోర విఫలం

**బద్వేలు, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):**



తిరుమల పవిత్రతను కాపాడడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని నియోజకవర్గ జనసేన సమన్వయకర్త బసివి రమేష్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసినసమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ఎంతో పవిత్రంగా భావించే లడ్డుప్రసాదంలో జంతువుల కొవ్వు, చేప నూనెలు వినియోగించడం అత్యంత బాధాకరమన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలతో ఈతతంగం జరగడం, అప్పటి టీటీడీ బోర్డు చర్మన్ సుబారెడ్డి, ధర్మారెడ్డి, కరుణాకర్‌రెడ్డిలను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్‌చేశారు. ఇందుకు కారకులైన ఎవరినీ వదలకుండా చట్టం శిక్షించాలని, ఇందుకు వారు తగిన ఫలితం అనుభవిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, అనిల్‌కుమార్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## బద్వేలు కార్పెంటర్ అసోసియేషన్ కమిటి ఎన్నిక ఏకగ్రీవం

**బద్వేలు, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):**



కార్పెంటర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శింగసాని శివయ్య ఆధ్వర్యంలో ఆదివారం కార్పెంటర్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటి అధ్యక్షులుగా షేక్ దావూద్ వలి, ఉపాధ్యక్షులుగా మిరాన్ సాహెబ్ (చోటు), కమ్మర వెంకట రాజేష్, సెక్రటరీగా కొమ్మురాజు శ్రీనివాసులు, క్యాషియర్‌గా నాగిపోగు శౌరి, జాయింట్ సెక్రటరీగా ఖాదర్‌బాషలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పెంట్ అసోసియేషన్ సభ్యులు, కార్పెంటర్లు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ కార్యకర్తల విస్తత స్థాయి సమావేశం

**బద్వేలు, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):**



కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ కార్యకర్తల విస్రత స్థాయి సమావేశం సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక ఆర్‌అండ్‌బి బంగ్లా ఆవరణలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు అచ్యుతరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగడాల నరసింహులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన ఎన్‌డీ. విజయజ్యోతి ఆ పదవిలో తొలిసారి నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కావున ఈ సమావేశం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంటుందని ఇందులో భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అవలంబించ వలసిన కార్యక్రమాలపై దిశానిర్దేశం ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్‌రెడ్డి, గుర్రప్ప, గంగయ్య, సాంబయ్య, డేవిడ్, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

## లేఅవుట్లు పరిశీలించి అక్రమాలకు గురైన స్థలాలు గుర్తించాలి

**కలికిరి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**



కలికిరి-సదుం రోడ్డు మార్గంలో ఉన్న లేఅవుట్‌ను, కలికిరి-మదనపల్లె రోడ్డు మార్గంలోని సీఎల్ఆర్‌సీ భవనం వద్ద ఉన్న లేఅవుట్లను పరిశీలించి సమగ్ర నివేదిక తనకు అందించాలని ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి తహసీల్దార్ మహేశ్వరీ భాయ్‌ని ఆదేశించారు. మండల కేంద్రంలోని శివాలయం భూముల దురాక్రమం కావడం ఆలయానికి చెందిన భూములను మండల కేంద్రంలోని ఓ ముస్లీం వ్యక్తికి ఆన్‌లైన్ చేయడం జరిగినట్లు ఇటీవల వార్తలలో ప్రచురించడం జరిగిందన్నారు. శివాలయం భూములపై, అంకాళమ్మ ఆలయం భూములపై తన సిబ్బందిని నియమించి సర్వే చేయించి సమగ్ర నివేదికలు అందించాలన్నారు. ఎవరైనా ఆలయ భూములు ఆక్రమించినట్లు తేలితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తహసీల్దారుకు సూచించారు. తహసీల్దారు మాట్లాడుతూ వెంటనే లేఅవుట్లపై అదే విధంగా ఆలయ భూములపై తమ సిబ్బందితో సర్వే చేయించి సమగ్ర నివేదిక తమకు అందిస్తానని ఎమ్మెల్యేకి వివరించారు. అదే విధంగా పల్లవోలు పంచాయతీలో గడి వద్ద ఉన్న చెరువు దురాక్రమణకు గురైందని ఆ చెరువుపై సర్వే చేయాలని ఎమ్మెల్యే ఆదేశించడంతో చెరువుపై కూడా సర్వే చేయిస్తామని తహసీల్దారు తెలిపారు.

## తిరుమల లడ్డులో జంతువుల నూనె వాడటం చాలా బాధాకరం

**యర్రగుంట్ల, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**



దేశంలోని హిందువులంతా అత్యంత పవిత్రవంతమైన క్షేత్రంగా మరియు కలియుగ ప్రత్యక్ష దైవంగా బావించే శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారికి నైవేద్యంగా అందించే తిరుమల లడ్డులో జంతువుల నూనెను వాడటం చాలా బాధాకరమని జనసేన పార్టీ జమ్మలమడుగు నియోజకవర్గ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందుకు కారణం అయినటువంటి వాళ్లు ఎంతటి వారైనా సరే శిక్షించాలని పేర్కొన్నారు. ఇటీవల టిటిడి బోర్డు లడ్డుకు ఉపయోగించే శాంపిల్స్‌ని గుజరాత్‌కు చెందిన నేషనల్ డెవలప్‌మెంట్ డైరీ బోర్డుకు పంపడం జరిగిందని ఆ నివేదికలో తిరుమల రోడ్డులో జంతువుల నూనె, చేప నూనెను అవశేషాలు ఉన్నాయని తేలిందన్నారు. కానీ ఇవేవి చూడకుండ జమ్మలమడుగు వైసీపీ ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి కేవలం కూటమి ప్రభుత్వం 100రోజుల్లో ఏం సాధించిందో చెప్పకుండా డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని, ఈ వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం ఏం సాధించిందో తెలియజేయడానికి ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం ఊరు వాడ వాడవాడలా, గ్రామాలలో సభలు నిర్వహించి ప్రజలకు తెలియజేస్తున్నామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం ఏ విధంగా వ్యవస్థలని దుర్వినియోగం చేసిందో పోలీసు వ్యవస్థను, రెవెన్యూ వ్యవస్థను చివరికి బడిని, గుడిని కూడ వదలలేదని పేర్కొన్నారు. కాబట్టి ఈ దుశ్చర్యలకు పాల్పడిన వారు ఎంతటి వారినైనా సరే శిక్షించాలని పేర్కొన్నారు.

## 116 మందు బాటిల్స్‌తో పట్టుకున్న వ్యక్తికి రిమాండ్

**యర్రగుంట్ల, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**



యర్రగుంట్ల రైల్వే స్టేషన్‌లో శనివారం రాత్రి 116 మద్యం బాటిల్లతో వ్యక్తి అరెస్ట్. తాడిపత్రి పట్టణానికి చెందిన వ్యక్తి అక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలని పాండిచ్చేరి రాష్ట్రానికి చెందిన 116 మద్యం బాటిళ్లు, అక్రమంగా పాండిచ్చేరి నుండి తాడిపత్రి పట్టణానికి తీసుకొని వెల్లి ఎక్కువ ధరకు అమ్ముకోవాలని వెళుతుండగా యర్రగుంట్ల పట్టణంలో అతనిని కనిపెట్టి అరెస్ట్ చేసి అతనిపై కేసు నమోదు చేసి, ఆదివారం కమళాపురం కోర్టు నందు హాజరుపరచగా జడ్జీ ముద్దాయికి అక్టోబర్ 7వ తేది వరకు రిమాండ్ విధించారు. ఇతన్ని కమళాపురం సబ్ జైలుకు తరలించారు.

## నేడు పుల్లంపేటలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**పుల్లంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నాడు మండల కేంద్రమైన పుల్లంపేటలోని ఎస్వీ కళ్యాణ మండపం నందు ఉదయం 9గంటలకు జరుగుతుందని ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ముఖ్య అతిధిగా హాజరౌతారని ఈ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయి నందున ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది తమ నివేదికలతో తప్పక హాజరుకావాలని ఎంపీడీఓ ఎవో అబీబుల్లా ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రాజంపేట ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై తృటితో తప్పిన ప్రమాదం

### రైలింగ్ ను ఢీ కొని ఫుట్‌పాత్ పైనే నిలిచిపోయిన కారు

**రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**

రాజంపేట పట్టణం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై ఆదివారం రాత్రి తృటితో ప్రమాదం తప్పింది. రాజంపేట పట్టణంలోకి వేగంగా వస్తున్న ఆటోను తప్పించబోయి కారు ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఫుట్‌పాత్ పైకి దూసుకు వెల్లింది. అదృష్ట వశాత్తు రైలింగ్‌ను ఢీ కొని సేఫ్టి వాల్ దగ్గర నిలిచిపోయింది. లేదంటే ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై నుంచి కారు పడిఉన్న ఢీ కొన్న వెంటనే బ్రిడ్జి కింద ఎవరు ఉన్న కాంక్రీట్ దిమ్మెలు పడి ప్రమాదం జరిగి ఉండేది. ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. దీంతో ఫ్లై ఓబర్ బ్రిడ్జిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వెంటనే రాజంపేట అర్బన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఫుట్‌పాత్ మీద ఇరుక్కుపోయిన కార్‌ను వెలికితీయడంతో రాకపోకలకు అంతరాయం తప్పింది. అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.





## నేడు రామాపురం మండలానికి మంత్రి రాక

**రామాపురం, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**

మండలంలోని టోల్‌గేట్ సమీపంలోని జాతీయ రహదారి నుంచి కంబారాయిని గుట్టకు వెళ్లే దారి రూ.70లక్షలతో వేసిన సిమెంటు రోడ్డును ప్రారంభించడానికి గువ్వల చెరువు ప్రజా దర్బార్ కార్యక్రమంలో సోమవారం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వస్తున్నట్లు మంత్రి పీఆర్‌ఓ ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని మండలాల వారీగా నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా సోమవారం రామాపురం మండలంలోని గువ్వల చెరువులో మన మంచి ప్రభుత్వంలో భాగంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని శాఖల అధికారులు హాజరవుతారని ప్రజలు విరివిగా పాల్గొని తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవచ్చన్నారు.

## మోటారు సర్వీసు వైరు చోరీ కేసు నమోదు.

**వీరబల్లి, సెప్టంబర్22, ప్రభాతవవార్త :**

మండలంలోని గుర్రప్పగారి పల్లె పంచాయితీ సిటికే తొగటపల్లె కు చెందిన టేకూరి పద్మావతి తన పొలం వద్ద ఉన్న మోటారు సర్వీసు వైరును శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశరని ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మండలంలో ఊపందుకొన్న ఉపాధి పనులు

**నిమ్మనపల్లె, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :**



మండలంలో ఉపాధి హామీ పనులు ఊపందుకొన్నాయి, మండలంలోని అన్ని పంచాయితీల్లో ఉపాధి పనులు చురుకుగా జరుగుతున్నాయి. మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల్లో ఉపాధి కూలీలు పెద్దసంఖ్యలో పాల్గొని పనులు చేస్తున్నారు. ముఖ్యంగా ముష్టూరు, రెడ్డివారిపల్లె పంచాయితీలో ఆయా క్షేత్రసహాకులు ద్వారా పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ పథకం ద్వారా ఇంకుడు గుంతలు తవ్వకం, సప్లైచానల్ పనులు మామిడి చెట్లు గుంతలు తవ్వడం తదితర పనులు జరుగుతున్నాయి. ఈ పనులు వేగవంతానికి ఎంపిడిఓ రమేష్‌బాబు, ఏపిఓ రమేష్, సాంకేతిక సహాయకులు పద్మావతి కోటప్ప, క్షేత్రసహాయకులు నీజర్, గుర్రప్ప, శంకరప్ప, శివ, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలి

**నిమ్మనపల్లె, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :**

మండలంలోని రెడ్డివారిపల్లె పంచాయితీలో మోడల్‌స్కూల్ విద్యార్థుల కోసం బస్‌సెల్టర్ ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. స్కూల్ ప్రారంభమై ఆరు సంవత్సరాలు కావస్తున్నా పాఠశాల వద్ద విద్యార్థులకు కనీస సౌకర్యం లేదన్నారు. ఆరవ తరగతి నుంచి ఇంటర్ వరకు ఉన్నారని మదనపల్లె, నిమ్మనపల్లెతోపాటు పలు ప్రాంతాల నుంచి విద్యార్థులు పాఠశాలకు వస్తున్నారన్నారు. పాఠశాల వద్ద బస్‌షెల్టర్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఒకొక్కసారి బస్సులు రద్దీ ఎక్కువై బస్సులు ఆపకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ స్కూల్ విద్యార్థుల అడ్మిషన్ సమయంలో పాఠశాల యాజమాన్యం బస్సు షెల్టర్ వేయిస్తామని ప్రతి విద్యార్థుల వద్ద అదనంగా డ్బులు వసూలు చేసి బస్సు షెల్టర్‌ను ఏర్పాటు చేయలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్సుషెల్టర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## నిమ్మనపల్లె యువకుడు హత్య

**నిమ్మనపల్లె, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :**



మదనపల్లెలో నిమ్మనపల్లెకు చెందిన యువకుడు హత్యకు గురైన సంఘటన ఆదివారం కలకలం రేపింది. నిమ్మనపల్లె మండలం ఆచార్లపల్లెకు చెందిన వెంకటేష్, సుజాతల కుమారుడు కప్పల జయపాల్(27)కి రెండు రోజుల క్రితం తన తల్లి రూ.10వేలు చేతికి ఇచ్చి మదనపల్లెలోని కమ్మి వ్యాపారికి ఇవ్వాలని కోరింది. జయపాల్ మదనపల్లెకు వచ్చాడు. బసినికొండలోని ముంబై చెన్నై రహదారి పక్కన నిమ్మనపల్లె రోడ్డు సర్కిల్‌లో అనుమానాస్పదంగా బావిలో శవమై కనిపించాడు. సమాచారం అందుకొన్న మదనపల్లె తాలూకా ఏఎస్ఐ సుబ్రమణ్యం సిబ్బందితో ఉదయం బావివద్దకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం కోసం జిల్లా ఆసుపత్రిలోని మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గుండెపోటుతో ప్రభుత్వాధికారి మృతి

**రామసముద్రం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :**

మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో పరిపాలనా అధికారిగా పనిచేస్తున్న బి.రమణ ఆదివారం ఉదయం వాకింగ్‌కు వెళ్ళి వచ్చిన అనంతరం ఆయన ఇంటిలో కుప్పకూలిపోయారు. వైద్యశాలకు తరలించే లోపు ఆయన కన్నుమూశారు. కరోనా సమయంలో భార్య, కుమారుడు మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు ఉద్యోగులు సంతాపం తెలిపారు.

## మహిళ ఆత్మహత్యాయత్నం

**రామసముద్రం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :**

కుమారుడు, కోడలు వేరు కాపురం జీర్ణించుకోలేక ఓ మహిళ పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు రామసముద్రం ఎస్ఐ వెంకటసుబ్బయ్య తెలి పారు. మండలంలోని దిగువ సమ్మోరుపల్లెకు చెందిన చౌ డప్ప భార్య శంకమ్మ కొడుకు శ్రీనాథ్ కోడలు మౌనిక రెండు రోజుల క్రితం వేరు కాపురంకు వెళ్ళిపోయారు. వృద్ధాప్యంలో ఉన్న భర్తను పోషించడం శంకరమ్మకు భారంగా మారడంతో మనస్థాపం చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.

## తల్లి మరణం తట్టుకోలేక కుమార్తె మృతి

**పోరుమామిళ్ల రూరల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :**

పట్టణంలోని గిరినగర్‌కు చెందిన కందుల నీలమ్మ నాలుగుల రోజుల క్రితం మరణించింది. ఈ మరణాన్ని జీర్ణించుకోలేక ఆమె కూతురు మేరమ్మ ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు, బంధువులు శోకసముద్రంలో మునిగిపోయారు. గిరినగర్‌లో జరిగిన ఈ ఘటన కాలనీవాసులను దిగ్భ్రాంతికి గురిచేసింది.

## వాహనాల తనిఖీ

**పోరుమామిళ్ల రూరల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :**

పోరుమామిళ్ల పట్టణంలోని సీఐ, ఎస్ఐలు ఆదివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ వద్ద చేపట్టిన ఈ వాహన తనిఖీలలో పలు వాహనాల పత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**పోరుమామిళ్ల రూరల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :**

పోరుమామిళ్ల మండలం మలకతువ మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. వివరాలలోకెళితే రాజస్తాన్ రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ ఇసాన్ కొమరోలు నుండి పోరుమామిళ్ల వైపు వచ్చాడు. అదే సమయంలో షేక్ మాలిక్ బాష అనే వ్యక్తి తన తండ్రి కరిముల్లాతో కలిసి బైక్ పై వస్తుండగా లారీ ఢీకొనడంతో మాలిక్ బాష తీవ్రంగా గాయపడ్డారు. బాదితుడి పోరుమామిళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి అక్కడినుంచి మెరుగైన వైద్యం కడపకు తరలించారు. బాష తండ్రి కరిముల్లా ఫిర్యాదు మేరకు పోరుమామిళ్ల పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

## గోపిదిన్నెలో మంచి ప్రభుత్వానికి నీరాజనాలు

**తంబళ్లపల్లె, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె పంచాయతీలో ఆదివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజలు నీరాజనాలు పలుకుతున్నట్లు టీడీపీ యువనేత జగదీష్ విలేకరులకు తెలిపారు. ఉదయం తంబళ్లపల్లె టీడీపీ ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీలోని గ్రామాల్లో హైస్కూలు కమిటీ ఛైర్మన్ వీరాంజనేయులు, గోపిదిన్నె గ్రామ టీడీపీ అధ్యక్షుడు రమణారెడ్డి, మాజీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, భాస్కర్, మురళీ ఆధ్వర్యంలో కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు నరసింహులు తన సిబ్బందితో ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్ అంటించి ప్రభుత్వ పనితీరుపై విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు 74 ఏళ్ల వయసులో సీఎం చంద్రబాబునాయుడు వరద కష్టాలు చూశామని, కష్టాల్లో ఉన్న వైకాపా అవినీతి పాపాలను ప్రక్షాళన చేస్తూ రాష్ట్ర భారాన్ని మోస్తున్న అభినవ కృషీవలుడని కొనియా డారు. దీనికి తోడు తంబళ్లపల్లె ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి పనితీరును సైతం ప్రశంసలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో గోపిదిన్నె సచివాలయ అధికారయంత్రాంగం, టీడీపీ కూటమి నేతలు పాల్గొన్నారు.

## నీట్‌లో మెరిసిన పేద విద్యార్థిని

**ఓబులవారిపల్లె, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**



రాజంపేట పట్టణానికి చెందిన పొత్తపి శ్రీనివాసులు, సుబ్బలక్షుమ్మ దంపతుల కుమార్తె సుమశ్రీ నీట్ పరీక్షలో 581 మార్కులు సాధించి తిరుపతిలోని పద్మావతి మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. మధ్య తరగతి కుటుంబంలో జన్మించి అత్యున్నతమైన ఎంబీబీఎస్ సీటు సాధించినందుకు తల్లిదండ్రులు, కు టుంబ సభ్యులు, బంధువులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

# మున్సిపాలిటీకి కూతవేటు దూరంలో కబ్జా



**బద్వేలు, సెప్టెంబర్22 (ప్రభాతవార్త):**
బద్వేలు మండలం చెన్నంపల్లె రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 1581లో మున్సిపాలిటీకి కూతవేటు దూరంలో ఆదివారం కొంతమంది కబ్జాదారులు కొండను తొలచి ప్లాట్‌గా ఏర్పాటుచేసుకున్నారు. గత వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన కబ్జాలకు నేటి ఎన్‌డీఏ ప్రభుత్వంలో కొనసాగింపుగా వస్తున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిందే బద్వేలులో కబ్జాలు తగ్గడంలేదని, ఇప్పటికే అనేక ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రభుత్వ అవసరాలకు ఒక్కసెంటు భూమి కూడా మిగలదనీ ఈ భూ కబ్జాలపై ప్రత్యేక దృష్టిసారించాల్సిన అవసరం ఉందన్నారు.

## టెక్నీషియన్ల సమస్యల పరిష్కారానికి కృషి




**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
నగరంలోని టీవీ టెక్నీషియన్ల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని కడప ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో కడప సిటీ టీవీ టెక్నీషియన్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏపీ రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ అండ్ టీవీ మెకానిక్స్ ట్రేడ్ యూనియన్ సమావేశం జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ టీవీలు సక్రమంగా పని చేయాలంటే మీ అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. టెక్నీషియన్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తాను ఎప్పుడూ ముందుంటానని చెప్పారు. చంద్రన్న కానుక పథకంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని హితవు పలికారు. స్కిల్ డెవలప్‌మెంట్ కింద ట్రైనింగ్ కూడా ఇప్పించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం స్టేట్ జాయింట్ సెక్రటరీ హరికృష్ణ, జిల్లా అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, సిటీ ప్రెసిడెంట్ జీఏ సలీం, జిల్లా కార్యదర్శి బహుద్దీన్ మాట్లాడుతూ తమ అసోసియేషన్ స్థాపించి 5 సంవత్సరాలు అయిందని అప్పటి నుంచి ఎవరికి ఏ సమస్య వచ్చినా ఆర్థికంగా చేశామని చెప్పారు. తాము స్కిల్ డెవలప్‌మెంట్ కింద ట్రైనింగ్ కోసం దరఖాస్తు చేశామని అయితే అంతలో ఎన్నికల కోడ్ రావడంతో నిలిచిపోయిందని చెప్పారు. కాబట్టి ఈ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. ఈ సమావేశంలో సిటీ సెక్రటరీ మురళీ, ట్రెజరర్ నాగ మునెయ్య పాల్గొన్నారు.

## వరద బాధితులకు సామగ్రి పంపిణీ



**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
విజయవాడ వరద బాధితులకు దుప్పట్లు, లుంగీలు, టవళ్లు, చీరలతో కూడిన సామగ్రి పంపిణీ చేశామని దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఆయిల్ మిల్ ఓబులేసు, రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ హిదాయతుల్లా పేర్కొన్నారు ఆదివారం విజయవాడలోని ముంపు ప్రాంతాలైన పాత రాజరాజేశ్వరిపేట, గొల్లపూడి, బొమ్మసాని సుబ్బారావు నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం బాధితుల ఇబ్బందులను గమనించి వస్తు సామగ్రిని పంపిణీ చేశామన్నారు. ఇటువంటి విపత్తుల సమయాల్లో దాతృత్వం అవసరమని తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్సై ఖాదరయ్య, టీచర్ అజ్మతుల్లా, మంటపంపల్లి బాషా, రాయలసీమ ఉపాధి హామీ కమిషనర్ పోతుగంటి పేరయ్య, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# 13వ వార్డులో బిజెపి సభ్యత్వ నమోదు

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**
స్థానిక 13వ వార్డు మజోజీరావ్ వీధి, శంకరావ్రు వీధి, శ్రీరాముల పేట ప్రాంతాల్లో ఆదివారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం 13వ వార్డు ఇంచార్జ్ నరేష్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా వారంతటి వారే వచ్చి నమోదు చేసుకున్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి ప్రదీప్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి సివి జయలక్ష్మి, పట్టణ అధ్యక్షుడు వంకధార నరేంద్ర రావు, మహిళా అధ్యక్షురాలు కుమారి, జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి మరియు గురుప్రసాద్, సీనియర్ నాయకులు రవి, రాగాల రమణయ్య, చలపతి రావు, పరమేశ్వరరావు, సుధాకర్ రావు, శ్రీశ్రీ, అసెంబ్లీ కో కన్వీనర్ గౌరీ, గంగాధర్ రెడ్డి, సుబ్రమణ్యం యాదవ్ మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అటవి శాఖ, మున్సిపాలిటీలో బదిలీలు

**రాయచోటి డీఎఫ్ఓ బదిలి రాజంపేట రేంజర్ బదిలి**

**రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**
అటవి శాఖ, మున్సిపాలిటీల్లో బదిలీలు ప్రారంభమయ్యాయి, రాష్ట్ర వ్యాప్తంగా అటవి శాఖలో డీఎఫ్ఓలను, రేంజర్‌లను బదిలీ చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. అన్నమయ్య జిల్లా సోషల్ ఫారెస్ట్ డీఎఫ్ఓ నాగమనేశ్వరి నంద్యాల డీఎఫ్ఓగా బదిలీ అయ్యారు. రాజంపేట ఫారెస్ట్ రేంజ్ అధికారి ఆర్.నారాయణ చిత్తూరు జిల్లా పలమనేరు రేంజర్‌గా బదిలీ అయ్యారు. రాజంపేటకు చిత్తూరు జిల్లా భాకరాపేట రేంజ్ నుంచి దత్తాత్రేయ, పలమనేరులో పనిచేస్తున్న జి.శివన్నలను రాజంపేటకు బదిలీ చేశారు. అయితే వీరిద్దరిలో సోషల్ ఫారెస్ట్ విభాగానికి ఒకరిని, ఎర్రచందనం ఇతర పనులకు ఒకరిని రేంజర్‌లుగా నియమించే అవకాశం ఉంది. బదిలీ ఉత్తర్వులో వీటిపై స్పష్టత లేదు. రాజంపేట డీఎఫ్ఓను కూడ బదిలీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. రాజంపేట మున్సిపాల్టీ మేనేజర్ శేషఫని ఆళ్లగడ్డకు బదిలీ అయ్యారు. అలాగే అకౌంట్స్ విభాగంలో ఇద్దరు మహిళా అధికారిణులను పుత్తూరు, నగరికి బదిలీ చేస్తూ ఉత్వర్వులు జారీ అయ్యాయి. ఇంజనీరింగ్ సెక్షన్‌లో మరో అధికారిని బదిలీ చేశారు. నేడో రేపో మున్సిపల్ కమీషనర్‌ను ఇంజనీర్ల బదిలీలు జరుగుతాయని తెలుస్తోంది.

## ఏపీఎస్ఆర్టీసీలో ట్రాన్స్‌ఫర్లలో న్యాయం జరగలేదు

**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
ఏపీపీటీడీ(ఏపీఎస్ఆర్టీసీ)లో కడప జోన్ మరియు రీజనల్ వ్యాప్తంగా ఈనెల 21న రాత్రి జారీ చేసిన ట్రాన్స్‌ఫర్లలో ఏ ఒక్క సెక్షన్‌కు న్యాయం జరగలేదని మరియు అధికారులకు అనుకున్న వారికి మాత్రమే న్యాయం జరిగిందని ఏపీపీటీడీ జోనల్ కార్యదర్శి ఎం.పురుషోత్తం పేర్కొన్నారు. జీఓ ప్రకారం 5 సంవత్సరాలు పూర్తయిన వారికి బదిలీ చేయాలనే నియమ నిబంధనలు గాలికి వదిలేశారని అదే విధంగా కొన్ని సెక్షన్లలో పూర్తిగా ఖాళీలు ఉన్నా బదిలీ పత్రాలు పెట్టినా వారికి న్యాయం జరగలేదన్నారు. ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ జోన్-4 కడప వారు పున: పరిశీలించి అన్ని సెక్షన్లకు మరియు ఖాళీలున్న చోటికి బదిలీ పెట్టిన వారికి పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని కార్మిక పరిషత్ కోరుతోందన్నారు.

# సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి



**దువ్వూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**
కూటమి ప్రభుత్వం 100రోజుల పాటనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీడీఓ శివప్రసాద్, వ్యవసాయ అధికారి అమర్‌నాధ్ రెడ్డిలు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెద్ద జొన్నవరం, మూడిళ్ల పల్లె, కానగూడురు, జిల్లెల్ల గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100రోజుల్లో పెన్షన్లను 3వేల నుంచి 4వేలకు పెంచారని అలాగే మెగా డీఎస్సీ ప్రకటించారని, రైతులకు అందుబాటులో ఉండేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశారన్నారు. వరదల్లో బాధితులకు ఉపశమనం కల్పించేందుకు ఎన్నో సౌకర్యాలు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో మూడిళ్లపల్లె గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు వెంకటేశ్వర రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మహేష్ యాదవ్, శేశయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయానికి సాయి వెంకటేశ్వర ట్రేడర్స్ విరాళం

**బద్వేలు అర్బన్, సెప్టెంబర్22 (ప్రభాతవార్త):**
పట్టణంలోని నెల్లూరు రోడ్డులో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానముకు శ్రీ సాయి వెంకటేశ్వర ట్రేడర్స్ పార్టనర్స్ పత్తిరాజా గారి క్రిష్ణమూర్తి, పబ్బుతి చంద్రశేఖర్, సత్యనారాయణ, హజరత్, చిందుకూరి సుధాకర్, సురేష్, మెంటా ప్రసాద్‌ల సహకారంతో స్వామివారి శంఖు చక్ర నామాలు, స్వామివారి దివ్యపాదములకు గాను 1,11,116/లు విరాళం ప్రకటించి రూ.50వేల నగదును ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి చేతులకు అందజేశారు. ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్‌గా వెంకటరామిరెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటించి ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారని ఇందులో భాగంగా సాయివెంకటేశ్వర ట్రేడర్స్ నుంచి విరాళం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు జొన్నల గడ్డ శ్రీధర్, నారాయణరెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# కూటమి పాలనపై ప్రజల్లో సంతృప్తి



**చిట్వేలి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో సంతృప్తి కనిపిస్తోందని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కె.కందులవారిపల్లె గ్రామంలో జరిగిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు టీడీపీ బాధ్యులు ముక్కా రూపానందరెడ్డి, యువ నాయకులు సాయివికాస్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నానగా కూటమి నాయకులు ఘనంగా స్వాగతించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే పెంచిన పింఛన్లు, మెగా డీఎస్సీ ప్రకటన,ఉద్యోగులకు ప్రతి నెలా వేతనాలు, ల్యాండ్ టైటిలింగ్ రద్దు, వరద బాధితులకు మేమున్నామన్న భరోసా, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు తదితర విషయాలలోఅనుభవం ఉన్న సీఎంగా చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలు ప్రజల్లో ఇది మంచి ప్రభుత్వం అనే భావన నెలకొల్పిందన్నారు. ఇసుక కొరత వల్ల చిట్వేలి-కోడూరు రహదారి పనులలో జాప్యం జరిగిందని త్వరలోనే ప్రారంభిస్తామని రూపానందరెడ్డి తెలిపారు. కె.కందులవారిపల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. కాగా నూతన పింఛన్లు, రేషన్‌కార్డులు, విద్యుత్తు సమస్యలపై అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తాతంశెట్టి నాగేంద్ర, గ్రామ సర్పంచ్ ఏదోటి ధనలక్ష్మి, కూటమి నాయకులు లారీ సుబ్బరాయుడు, రామాంజనేయులు, కేకే చౌదరి, ఆకేపాటి వెంకటరెడ్డి, కాకర్ల నాగార్జున, నాయిని బాలాజీ, గుత్తి నరసింహ, ఏదోటి రాజేశకర్, మాదాసు నరసింహ, బాలకృష్ణ, అనంతయ్య, వెంకటేష్‌రాజు, నారాయణ యాదవ్, డిప్యూటీ తహసీల్దార్ సుమని, ఎంపీడీవో మోహన్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రఘురాం, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, సంబంధిత గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఏటీఎం ధ్వంసం - రూ.36లక్షలు చోరీ

**ఒంటిమిట్ట, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన ఒంటిమిట్టలో కడప-చెన్నై ప్రధాన రహదారి పక్కన, కూతవేటు దూరంలో ఉన్న పోలీసు స్టేషన్‌కు సమీపంలో భారతీయ స్టేట్ బ్యాంక్ ఏటీఎంను శనివారం అర్ధరాత్రి దుండగులు పగలగొట్టి అందులోని రూ.36,11,200 నగదును చోరీ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. పంచాయతీ కార్యాలయానికి సంబంధించిన అద్దె గదుల్లో ఎస్‌బీఐ ఒంటిమిట్ట శాఖ ఏర్పాటు చేసిన ఏటీఎంలో శనివారం బ్యాంకు అధికారులు డబ్బును ఏటీఎంలో పెట్టారు. గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు శనివారం అర్ధరాత్రి ఏటీఎంకు, అక్కడే ఉన్న సీసీ కెమెరాకు ఫోన్ కొట్టి కట్టర్ల సహాయంతో ఏటీఎం మిషను ధ్వంసం చేసి అందులోని మొత్తం నగదును దోచుకెళ్లారు. ఈ విషయం ఆదివారం ఉదయం నగదుకోసం వెళ్లిన ప్రజలు గమనించడంతో ఏటీఎంను పగలగొట్టి అందులోని నగదును దోచుకెళ్లారని తెలిసింది. ఏటీఎం పగటగొట్టిన విషయాన్ని స్థానికులు పోలీసులకు, స్టేట్‌బ్యాంక్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఏటీఎం పగలగొట్టిన విషయం ఇతర ప్రాంతాల్లోని బ్యాంక్ అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చారు. వారు కూడా పరిశీలించి స్థానిక పీఎస్‌లో గల్లంతైన విషయం ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. పట్టణంలో కూడా ఓ బ్యాంక్ ఏటీఎంను కూడా ధ్వంసం చేసినట్లు తెలిసింది. ఈ భారీ మొత్తం చోరీకి గురి కావడంతో బ్యాంక్ అధికారులు, పోలీసు అధికారులు స్థానిక ప్రజలు విస్మయానికి గురయ్యారు. ఈ ఏటీఎం ధ్వంసంలో ఎవరి పాత్ర ఉందో నిగ్గుతేల్చి రికవరీ చేయాల్సిన బాధ్యత పోలీసులకు ఉంటుందని స్థానికులు గుసగుసలాడుతున్నారు.

## రాజంపేటలో 15లక్షలు దోచుకున్న దొంగలు

**రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**
రాజంపేట పట్టణం ఆర్ఎస్ రోడ్డులోని కృష్ణా నగర్‌లో అర్ధరాత్రి ఇద్దరు ఉపాధ్యాయులు నివాసం ఉంటున్న ఇంట్లో గుర్తు తెలియని దుండగుడు పడి దోచుకున్నారు. ఉదయం నిద్ర లేచిన తర్వాత ఈ విషయం తెలుసుకున్న బాధితులు రాజంపేట అ ర్బన్ పోలీసులకు సమాచారం అందించారు. వివరా ల్లోకి వెలితే..కృష్ణా నగర్‌లో గత కొన్నేళ్లుగా ఇంద్రా వతి అనే టీచర్ డూప్లెక్స్ ఇంట్లో నివాసం ఉంటుం ది. ఆమె భర్త చిత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. శనివారం రాత్రి 8గంటలకే తాళాలు వేసి మిద్దెపై పడుకునేందుకు భార్య భర్తలతో పాటు కుమారుడు వెళ్లిపోయారు. ఆదివారం ఉద యం 6గంటలకు నిద్ర లేచిన ఇంద్రావతి ఇంటి తలుపులు తెరిచిఉండటం బీరువాలోని సామానులు చిం దరవందరగా పడి ఉండటం చూసి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అర్బన్ పోలీసులు క్లూక్ టీంను కూడ రప్పించారు. సుమారు 14లక్షలు విలువచేసే 20తులాల బంగారంతో పాటు రెండు నుంచి 3లక్షలు నగదు దోచుకున్నారని ఇంద్రావతి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. తమకు ఎవరిపై అనుమానం లేదని అయితే ఉదయం చోరి జరిగిన తర్వాత వీధిలో కొందరు ఇంటి ముందు కొం తమంది చూస్తూ కనిపించారని పోలీసులకు వివరించారు. రాజంపేట అర్బన్ సీఐ ఎల్లంరాజు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# మంత్రి ఇంటి వద్ద ప్రజాదర్బార్‌కు పోటెత్తిన ప్రజలు

**- జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన అర్జీదారులు**



**చిన్నమండెం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :**
రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మంగళవారం బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రజల సమస్యలు పరిష్కారం కాక ఎన్నో కష్టాలు కన్నీళ్లతో కాలం వెలదీసిన బాధితులకు నేడు ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడిక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ ప్రజా దర్బార్ బాధితులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

ప్రజాదర్బార్‌లో కొన్ని సమస్యలు..... చిన్నమండెం మండలం రోల్లపల్లి గ్రామానికి చెందిన బి. చంద్రశేఖర్. నేను గత పది సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయంలో ఐసిఆర్‌పిగా పని చేస్తూ ఉండేవాడినని, ఆరోగ్యం బాగాలేక మధ్యలో సంవత్సరం పాటు విధులకు హాజరు కాలేదన్నారు. దీంతో నన్ను తొలగించడం జరిగిందని, తిరిగి నాగు ఉద్యోగం ఇప్పించాలని వినతి పత్రం సమర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉద్యోగుల బదిలీలు, భూ సమస్యలు, తాగునీటి సమస్య, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పలువురు బాధితులు మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

## అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తా

**లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**
లక్కిరెడ్డిపల్లె మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తారని రాష్ట్ర యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం బి.ఎర్రగుడి పంచాయతీలోని కాపల్లి బిఏ నాగిరెడ్డి గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసి ప్రజల సమస్యలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లె మండలానికి ప్రత్యేక నిధులు కేటాయించి మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. పాలెం గొల్లపల్లి బీరగుడి చెంచలపల్లి గ్రామాలకు రోడ్లు ఏర్పాటు చేస్తారని త్రాగు నీరు సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు చేపడతామన్నారు ప్రజల సమస్యలు తమ దృష్టికి తేవాలని ఆయన అన్నారు. ఏడాది మండలంలో కరువు నెలకొన్నదని కరువు ప్రత్యేక చర్యలు చేపట్టి రైతులకు న్యాయం చేస్తామన్నారు. అనంతరం వెంకటరమణ కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మాజీ చైర్మన్ ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి మండల యువ నాయకుడు మాజీ ఎంపీటీసీ యనమల మదనమోహన్ షేక్ ఆరిఫ్ వెంకటరమణ జెకె రెడ్డి దళిత వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీసుబ్రహ్మణ్యస్వామి కళ్యాణోత్సవం

**పీలేరు, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని వాల్మీకిపురం పడమర పొలిమేర దర్మపధం శ్రీకార్యసిద్ది అభయాంజనేయస్వామి సమూహదేవాలయంలో కత్తిక నక్షత్రం సందర్భంగా శ్రీసుబ్రహ్మణ్యస్వామి వారి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. షిరిడిసాయి సాలిగ్రామ తిరునారాయణ ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు శాస్త్రోక్తంగా శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం నిర్వహించారు. ఉత్సవ మూర్తులను ఆలయంలోని కళ్యాణమండపంలో ప్రత్యేకంగా అలంకరించి మంగళవాయిద్యాల నడుమ భక్తి శ్రద్దలతో బాసింగ ధారణ, యజ్ఞోపవితం, మాంగళ్యదారణ, తలంబ్రాలు సమర్పణ కార్యక్రమాలు జరిపించారు. కళ్యాన్ ఉత్సవంలో భాగంగా భక్తిశ్రద్దలతో శాంతి హోమం చేశారు. భక్తులకు తీర్ధ ప్రసాదాల వితరణ చేశారు. ఈకార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు మురళీమోహన్, వసంతమ్మ, పద్మ, కోమల, రాధమ్మ, శశికల, వెంకటేష్‌బాబు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# నిర్మాణ దశలో నిలిచిన గృహాలను పూర్తి చేయాలి

**బద్వేలు అర్బన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :**
వివిధ దశలలో నిలిచిన గృహాలు మరియు కాంట్రాక్టర్ల ద్వారా కట్టుకుంటూ నిలిచిన గృహాలను కాంట్రాక్టర్ల సమన్వయంతో తిరిగి వాటిని పునరుద్దరించి పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌నరసింహరెడ్డి హౌసింగ్, మున్సిపల్ మెప్మా సిబ్బందికి సూచించారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్టోబర్ చివరి నాటికి ఇంటి నిర్మాణాలు పూర్తి కాకపోతే అందుకు రావలసిన బిల్లులు వెనక్కుపోయే అవకాశం ఉందనే విషయాన్ని లబ్దిదారులకు తెలియజేయాలని సూచించారు. అలాగే కాంట్రాక్టర్ ద్వారా ఇల్లు నిర్మించుకునే లబ్దిదారులు కాంట్రాక్టర్ స్పందించకపోతే ఆ నిర్మాణ దశ నుంచి లబ్దిదారులే నిర్మించుకునేలా చూడాలని అధికారులకు సూచించారు. అంతేగాక ఈ పథకం నిరంతరం కొనసాగుతుందని దీనిపై లబ్దిదారులు ఎలాంటి అపోహాలు చెందవలసిన అవసరం లేదని కలెక్టర్ ఆదేశాల మేరకు లబ్దిదారులకు సకాలంలో బిల్లులు చెల్లిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్‌తోపాటు మున్సిపల్, సచివాలయ, హౌసింగ్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## సాంప్రదాయ నృత్యాలతో అలరించిన చిన్నారులు



**కడప కార్పొరేషన్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
సాయంకాలపు సంధ్య వేళల్లో ఆదివారం కడప శిల్పారామంలో మిస్బా మూవీ పద్మాకర్ ఆధ్వర్యంలో కడప ముద్ర డ్యాన్స్ అకాడమీ చిన్నారులు తమ నృత్య ప్రదర్శనలతో వీక్షకులను ఆనందింపజేశారు. జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, సినీ గీతాలకు స్టెప్పులతో వీక్షకులను ఆనందింపజేశారు. శిల్పారామం పరిపాలనాధికారి పి.శివప్రసాద్‌రెడ్డి ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**ఒంటిమిట్ట, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:**
ఆకేపాటి ఫౌండేషన్ ట్రస్ట్ ఛైర్మన్ రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి (మధురైశాఖ) వారి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించారు. ఈ శిబిరాన్ని వైసీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మరియు రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతి ఒక్కరికి మధ్యాహ్నం భోజనాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఒంటిమిట్ట మండల నాయకులు నియోజకవర్గకార్యకర్తలు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు సర్పంచులతో సమావేశమయ్యారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**దువ్వూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పెద్దజొన్నవరం గ్రామంలో ఆదివారం జరిగిన విద్యుత్ ప్రమాదంలో హంసల సాల్మన్(49)అనే వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. వయర్‌పైన గుడ్డలు తీస్తుండగా కుటుంబంలోని మహిళ విద్యుత్ షాక్‌కు గురైంది. వెంటనే సాల్మన్ ఆమెను రక్షించేందుకు వెల్లగా ఆ వయర్ ఇతనిపై పడటంతో అక్కడే మరణించాడు. మహిళ సుశీలమ్మకు గాయాలు అయ్యాయి. ఆమెను చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సాల్మన్ మృతదేహాన్ని కూడ పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని దువ్వూరు పోలీసులు పరిశీలించారు.